

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా





సంపుటి - 06 | సంచిక 118 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 26, మార్చి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్






# నిశ్శబ్ద ఉద్యమాలు..
# నిలువెత్తు పోరాటాలు..





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

**హైదరాబాద్(జై భీమ్ డెస్క్)**

నిజాయితీగా పోరాడాలంటే గుండె ధైర్యం కావాలని అదే ఆటుపోటులను ఎదుర్కొని పోరాడాలంటే ఆత్మవిశ్వాసం గొప్పదై ఉండాలని డాక్టర్ బరిగెల శివ అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కొనసాగు తున్న తాజా పరిణామాల పట్ల అత్యంత బాధను వ్యక్తపరిచారు.ఒక్క ఆశయం కోసం 30 సంవత్సరాల పోరాటం జరగడం దేశ చరిత్రలో గణనీయమైందన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ మాదిగలపై అనిచివేత మాత్రం మారడం లేదన్నారు. కావాల్సినంత సేపు వాడు కోవడం అవసరం తీరాక వదిలేయడం మాదిగలను మోసం చేయడం 30 సంవ త్సరాలుగా కొనసాగు తూనే ఉందన్నారు. బహుజనుల ఉద్యమం కోసం నిజాయితీగా పోరాటం చేసిన పద్మశ్రీ మందకృష్ణ మాదిగతో ఎవరిని పోలుస్తారో చెప్పగలరా

- మిగతా 5లో..



- న్యాయం అడిగినందుకు అణిచివేస్తున్నారు
- గత ప్రభుత్వం కేసులు పెట్టి జైల్లో వేసింది
- నేటి ప్రభుత్వం నిశ్శబ్దంగా అణచివేస్తుంది
- మీడియాల ముందు ప్రేమను కనపరుస్తూ లోలోపల అణిచివేస్తున్నారు
- ఢిల్లీ పెద్దలు మెప్పుకోసం ఇంతలా తాపత్రయపడడం సరికాదు
- బహుజన వర్గాల ఆశయాల కోసం ఉద్యమించింది మాత్రం ముమ్మాటికి మందకృష్ణ మాదిగ పేరే చెప్పుకోవాలి
- కేసులు అణిచివేతలు జైలు జీవితాలు మాదిగ ఉద్యమకారులకు కొత్తేం కాదు
- రెచ్చగొడుతూ అణచివేస్తూ నిలువెత్తు పోరాటాలకు దారితీస్తున్నారు
- ఎస్సీ వర్గీకరణను అడిగినందుకు నిలువునా అణచివేస్తున్నారు
- కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే మాదిగలకు మంత్రి పదవి ఇవ్వాలి
- కన్నతల్లి ప్రేమకు కపట ప్రేమకు కారకులు ఎవరో తేల్చుకోండి
- పోరాడింది మాదిగలు లబ్ధి పొందింది మరొకరు

డాక్టర్ బరిగెల శివ



5

## పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు

సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక
ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత
ఆర్థికమంత్రి నిర్మలాసీతారమన్ వెల్లడి

## తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

### మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు
### మంత్రి పదవి ఎవరిని వరిస్తుందోనని చర్చలు




**హైదరాబాద్,మార్చి25(ఆర్ఎన్ఎ):**

ఎప్పుడెప్పుడా అని ఆశావహులు ఎదురుచూస్తోన్న తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముహూర్తం దగ్గరపడింది. ఉగాది కానుకగా తెలంగాణ మంత్రి వర్గ విస్తరణకు కాంగ్రెస్ హైకమాండ్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. నాలుగు మంత్రి పదవులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ పదవుల భర్తీకి ఆమోద ముద్ర పడింది. అయితే కేబినెట్‌లో రెండు బెర్తలను పెండింగ్‌లో పెట్టాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్, కేసీ వేణుగోపాల్ ఆధ్వర్యంలో తెలంగాణ సీఎం, కాంగ్రెస్ కీలక నేతలతో ఢిల్లీలో సోమవారం సుదీర్ఘ సమావేశం జరిగింది. సీఎం రేవంత్ రెడ్డి, తెలంగాణ కాంగ్రెస్ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, మంత్రులు భట్టి విక్రమార్క, ఉత్తమ్‌కుమార్, టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్.. అధిష్టానంతో భేటీ అయ్యారు. తెలంగాణలో ప్రభుత్వ పథకాల అమలు తీరును వివరించారు. పార్టీ బలోపేతంపై కూడా సుదీర్ఘంగా చర్చించారు. అన్ని విషయాలతో పాటు కేబినెట్ విస్తరణపై కూడా

- మిగతా 5లో..



## అఘోరీతో వెళ్ళిన బీటెక్ యువతి

3

## అసెంబ్లీకి ముట్టడికి యత్నించిన న్యాయవాదులు

### అడ్డుకున్న పోలీసులు

హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ దగ్గర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. నిన్న న్యాయవాది హత్య ఘటనపై నిరసనగా అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. అడ్వేకేట్ ప్రొటెక్షన్ యాక్ట్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీ వైపు దూసుకువెళుతున్న న్యాయవాదులను పోలీసులు అడ్డుకున్నారు. ఈ క్రమంలో పోలీసులు, న్యాయవాదుల మధ్య తోపులాట జరిగింది. గన్‌పార్క్ వద్ద న్యాయవాదులను పోలీసులు అరెస్టు చేశారు. మరోవైపు మంగళవారం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా న్యాయవాదులు తమ విధులను బహిష్కరించి నిరసలు తెలిపారు. ఈ క్రమంలోనే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరు గుతున్న నేపథ్యంలో అసెంబ్లీ ముట్టడికి న్యాయవాదులు యత్నించారు. దీంతో పోలీసులు వారిని అడ్డుకుని అదుపులోకి తీసుకుని వివిధ పోలీస్ స్టేషన్లకు తరలించారు. గన్‌పార్క్ వద్ద నిరసన తెలియజేయడానికి వచ్చిన సమయంలో న్యాయవాదులు.. పోలీసుల మధ్య వాగ్వాదం జరిగింది. ఎర్రబాపు ఇజ్రాయెల్ అనే న్యాయవాదిని ప్రత్యర్థి కక్షిదారు హత్య చేసిన ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నట్లు హైకోర్టు బార్ అసోసియేషన్ పేర్కొంది. ఇందుకు నిరసనగా మంగళవారం హైకోర్టులో విధులు బహిష్కరిస్తున్నట్లు పేర్కొంది. అయితే హైకోర్టు బార్ అసోసియేషన్ ఎన్నికల ప్రక్రియ యథావిధిగా కొనసాగుతుందని పేర్కొంది.



## పిఎం కిసాన్ సమ్మాన్‌లో అనర్హుల ఏరివేత ప్రక్రియ

### ఇప్పటికే రూ.416 కోట్లు రికవరీ చేశాం
### లోక్‌సబకు వెల్లడించిన మంత్రి చౌహాన్

న్యూఢిల్లీ : కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో అనర్హుల ఏరివేతను ప్రభుత్వం సీరియస్‌గా తీసుకుంది. ఐటీ చెల్లింపుదారులు, ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, చట్టబద్ధ పదవుల్లో ఉన్నవారు అనర్హులు. అయితే దీనికింద లబ్ధిపొందితే వారి నుంచి రికవరీ చేయాలని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలకు కేంద్రం సూచించింది. ఈ పథకం ద్వారా లబ్ధిపొందే రైతుల కోసం రిజిస్ట్రేషన్ పక్రియ నిరంతరం కొనసాగు తుందని, పీఎం-కిసాన్ అన్‌లైన్ పోర్టల్‌లో స్వయంగా రిజిస్టర్ చేసుకోవచ్చని కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. దీనిని రైతులకు ఉపయుక్తంగా ఉండేలా కేంద్ర ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతోన్నది. ఈ క్రమంలో ఇప్పటి వరకు అనర్హుల నుంచి రూ.416 కోట్లు రికవరీ చేసినట్లు-శివరాజ్ సింగ్ చౌహాన్ వెల్లడించారు. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. పీఎం కిసాన్ పథకం ద్వారా అర్హులైన రైతులకు ఏడాదికి రూ.6వేలను మూడు విడతల్లో కేంద్ర ప్రభుత్వం అందిస్తోంది. 2019లో ప్రారంభమైన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 19 విడతల్లో రూ.3.68లక్షల కోట్లు- రైతుల ఖాతాల్లో జమ చేశామని కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. అయితే, ఈ పథకం ప్రారంభంలో స్వీయ ధ్రువీకరణ ఆధారంగా లబ్ధిదారుల పేర్ల నమోదుకు అనుమతించారు. ఇప్పటికే 100శాతం ఆధార్ సీడింగ్ పూర్తిచేయగా.. ఆధార్, ఆదాయపన్ను శాఖ, ఆర్థిక మంత్రిత్వశాఖల వద్ద ఉన్న సమాచారంతో అనర్హులను ఏరివేసే కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నారు. ఇందులో గుర్తించిన అనర్హుల పేర్లను బట్టి వారి నుంచి రికవరీ చేస్తున్నారు.


జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సంపాదకీయం

## సంస్కృతి ప్రతిరూపాలు అన్నమాచార్యుడు

దక్షిణా పథాన భజన సాంప్రదాయానికి, పద కవితా శైలికి ఆద్యుడు, ఆరాధ్యుడు. అన్నమయ్య లేదా తాళ్ళపాక అన్నమాచార్యులు (మే 9, 1408 – ఫిబ్రవరి 23, 1503) తెలుగు సాహితీ చరిత్రలో లభించిన ఆధారాల ప్రకారం మొదటి వాగ్గేయకారుడు. త్యాగయ్య, క్షేత్రయ్య, రామదాసు వంటి సంకీర్తనా చార్యులకు మార్గ దర్శకుడైన, భక్తి, సాహిత్యం, సంగీతం, శృంగారం భావ లాలిత్యంతో నిండిఉన్న అన్నమయ్య పాటలు, పదాలు, పద్యాలు తెలుగు సంస్కృతికి ప్రతిరూపాలుగా నిలుస్తున్నాయి. తెలుగు సంస్కృతితో విడదీయరాని బంధాన్ని ఏర్పరచు కున్నాయి. ఆధ్యాత్మిక పదాలు, శృంగార గీతాలు, తుమ్మెదల, గొబ్బిళ్ళ పాటలు, శతకాలు, అన్నమయ్య విరచిత, 32 వేల ఆశుకవితా రూపాలలో చాలా వరకు లభ్యాలై, ప్రజల నోళ్లలో నానుతునే ఉన్నాయి. కన్నడ వాగ్గేయకారుడు "పురందరదాసు" అన్నమయ్యను, ఏడుకొండల స్వామి అవతారంగా ప్రశంసిస్తే, మహావిష్ణువు ఖడ్గమైన నందకం అంశతో అన్నమయ్య జన్మించాడని, శ్రీ వైష్ణవ సాంప్రదాయ ఆచరణుల నమ్మకం. అన్నమయ్య మనుమడు తాళ్ళపాక చిన్నన్న రాసిన "అన్నమయ్య చరితం" ద్విపద కావ్యం ద్వారా ఆయన సమాచారం లభిస్తున్నది. క్రీస్తుశకం పదవ శతాబ్దిలో, నేటి కర్నూలు జిల్లాలోని ప్రాంతాలను నందుడనే రాజు పాలించగా, ఆ రాజు కాశీయాత్ర సమయాన, కాశీలో కొందరు వైదిక బ్రాహ్మణులు పరిచయం కాగా, కొన్ని బ్రాహ్మణ కుటుంబాలు ఆంధ్ర దేశానికి తరలి వచ్చి స్థిరపడగా, తీసుకొని రాబడిన వారు వైదీకులు అయినందున, నంద వైదీకులుగా ప్రచారం పొందినట్లు, అన్నమయ్య అదే కోవకు చెందిన వారై, "తాళ్ళపాక గ్రామం" ఇంటి పేరుగా కలిగి ఉన్నారని ప్రచారం ఉంది. వైశాఖ మాసం విశాఖ నక్షత్రంలో శుభ లగ్నాన, మూడు గ్రహాలు ఉచ్ఛ స్థితిలో ఉండగా, నారాయణ సూరి – లక్కమాంబలకు "నందకం" అంశమున సర్వధారి సంవత్సర వైశాఖ శుక్ల పౌర్ణమి నాడు 1408 మే 9న అన్నమయ్య ఉదయించారు. నారాయణ మూర్తి పరబ్రహ్మ వాచకంగా "అన్నమయ్య" అని నామకరణం గావించారు. "అన్నమయ్య", "అన్నమాచార్యులు", "అన్నయ గురు", "అన్నయ్య", "కోనేటి అన్నమయ్యం గారు" అనే నామాంతరం తాళ్లపాక సాహిత్యం శాసనాలలో చోటు చేసుకున్నాయి. శిశు ప్రాయం నుండి అన్నమయ్య వెంకట నాథుని మీద ధ్యాస ఉంచేవారు. ఉగ్గు పాలు తాగడం లో, నిద్రకు ఉపక్రమించడంలో, లక్కమాంబ గీతాలు, జోల పాటలు, నారాయణ మూర్తి కావ్య పఠనాలు, అన్నమయ్యపై శైశవ దశలోనే ప్రభావం చూపాయి. ఏకసంతాగ్రాహియై, ఉపనయన సంస్కారం అనంతరం చిరు ప్రాయం నుండే, కలియుగ దైవంపై వింత వింత సంకీర్తనలు నోటి నుండి జాలు వారగా, పదహారేళ్ల ప్రాయం నుండి రోజు కొక్క సంకీర్తనం తప్పక రాయడం మానలేదు. చెరువుగట్టు మీద, చెట్టుపై పిట్టలు, చిరుగాలి సవ్వడులలో, అలల కదలికలలో, మమేకమై సాగిన ఆయన జానపద నేపథ్యంలో, అన్నమయ్య పాటన్నా, మాటన్నా, గ్రామీణులకు సంబరాన్ని కలిగించేవి. ఉమ్మడి కుటుంబంలో, పనులు చేయడం నచ్చక, లౌకిక బంధాలతో, తమకు ఇక పనిలేదని తెలుసుకొని, వేదనలో విరక్తి కలిగి, భక్తి రగిలి, భక్తి రసావేశ భరితులై, తంబుర చేతబూని, తిరుమల దారి పట్టాడు. సనక సనందాదులే భక్తులై తోడురాగా తిరుపతి చేరారు. సకలాభరణ శోభితుడు, భూషితుడు అయిన శ్రీ మూర్తిని దర్శించుకున్నారు. తిరుమలలో "ఘన విష్ణువు" అనే మునితో శంఖ చక్రాదికములతో, పంచ సంస్కారాలను నిర్వహింప చేసుకున్నారు. వైష్ణవ తత్వాలను, ఆళ్వారుల దివ్య ప్రబంధాలను, అధ్యయనం చేస్తూ, వెంకన్నను కీర్తిస్తూ, తిరుమలలోనే జీవితం గడిపారు. గురువు ఆనతిపై, తాళ్ళపాక వెళ్లి తిమ్మక్క, అక్కమ్మలను వివాహం చేసుకున్నా, వారితో తిరిగి తిరుమల దర్శనం చేసుకున్నారు. 95 ఏళ్ళ పూర్ణ వయస్కుడై, అన్నమయ్య దుందుభి నామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి 1503 ఫిబ్రవరి 23న పరమపదించారు. అన్నమయ్య సంకీర్తనా సేవ, సంగీత సాహిత్య భక్తి పరిపుష్టం. తెలుగు లోనే రాసినా పాడినా ఆయన సాహిత్యం సంస్కృత పద భూయిష్టం. అన్నమయ్య యోగ వైరాగ్య శృంగారం సరణి మొత్తం 32 వేల సంకీర్తనలు రచించారని అనుకొంటున్నా, ఆయన వారసులు రాగి రేకులపై వ్రాయించి, తిరుమలలో సంకీర్తనా భాండాగారం నందు పొందు పరిచినవి, ప్రస్తుతం 12 వేలు మాత్రమే. మంజరి ద్విపదలో "శృంగార మంజరి" అనే కావ్యాన్ని రచించారు. ఆయన రచనలని చెప్పబడే 12 శతకాలలో "వెంకటేశ్వర శతకము" మాత్రమే లభిస్తున్నది. "అదివో అల్లదివో, క్షీరాబ్ధి కన్యకకు, జో అచ్యుతానంద, ఉదయాద్రి తెలిపాయే, కొండలలో నెలకొన్న, మూసిన ముత్యాల, నిగమ నిగమాంత, లాంటి అన్నమయ్య కీర్తనలు, తెలుగు సంగీతాభిమానులకు, నిత్యం వీనులకు విందు చేస్తూనే ఉన్నాయి. "సంకీర్తనాచార్యుడు", "పదకవితా పితామహుడు", "పంచమాగమ సార్వభౌముడు", "ద్రావిడ ఆగమ సార్వభౌముడు"అని బిరుదాంకితుడు అయిన, అన్నమయ్య వాసిలో, రాశిలో, రచనలు ఆంధ్ర వ్మాయంలో సరిరానివి అనడంలో అతిశయోక్తి లేదు.

## వివాహం భర్తకు భార్యపై యాజమాన్య హక్కు ఇవ్వదు




వివాహం చేసుకున్నంత మాత్రాన భార్య కట్టుబానిస కాదు. వివాహం ఆమెపై భర్తకు యాజమాన్యం హక్కు ఇవ్వదని అలహాబాద్ హైకోర్టు స్పష్టం చేసింది. భార్య సమ్మతి లేకుండా తాను, ఆమె సన్నిహితంగా ఉన్న వీడియోను ఫేస్ బుక్ లో అప్ లోడ్ చేయడాన్ని కోర్టు తప్పుపట్టింది. అలాంటి విడియో అప్ లోడ్ చేసిన వ్యక్తిపై దాఖలైన క్రిమినల్ కేసును కొట్టివేయాలని దాఖలైన పిటిషన్ ను హైకోర్టు తిరస్కరించింది. వివాహం అన్నది పవిత్రమైన సంబంధం. నమ్మకం ఆ బంధానికి పునాది.. ఆ నమ్మకాన్ని ఉల్లంఘించడం వైవాహిక బంధాన్నిదెబ్బతిస్తుంది అని ధర్మాసనం పేర్కొంది. వివాహం భర్తకు భార్యపై యాజమాన్యం లేదా నియంత్రణ హక్కు ఇవ్వదని స్పష్టం చేసింది. వివాహం చేసుకున్న వ్యక్తి గోప్యతా హక్కును ఉల్లంఘించకూడదని న్యాయమూర్తి పేర్కొన్నారు. చార్జిషీటును రద్దుచేయాలని దాఖలు చేసిన దరఖాస్తునుజస్టిస్ వినోద్ దివాకర్ తోసిపుచ్చారు. ఫేస్ బుక్ లో సన్నిహిత వీడియో అప్ లోడ్ చేయడం ద్వారా ఆ వ్యక్తి వైవాహిక బంధం పవిత్రతను తీవ్రంగా ఉల్లంఘించాడన్నారు. భార్య స్వంత హక్కులు, కోరికలు, స్వతంత్రత కలిగిన వ్యక్తి .ఆమె శారీరక, స్వయంప్రతిపత్తి, గోప్యత గౌరవించడం భర్త నైతిక బాధ్యత అని న్యాయమూర్తి పేర్కొన్నారు. మీర్జాపూర్ లో ప్రద్యుమ్న యాదవ్ అనే వ్యక్తి పై ఐటీ చట్టం సెక్షన్ 67 కింద భార్య కేసుపెట్టింది. తనకు తెలియకుండా తాను అతడితో కలిసిఉన్న వీడియోను ఫోన్ లో చిత్రీకరించి ఫేస్ బుక్ లో పెట్టాడని, తన బంధువులకు, గ్రామస్తులకు షేర్ చేశాడని ఆమె ఆరోపించింది.

# అక్కినేని, దుక్కిపాటిల అనుబంధం

దుక్కిపాటి మధుసూదనరావు ( జూలై 17, 1917 మార్చి 26, 2006) కు తెలుగు సినిమాతో 1940 నుంచే అనుబంధం ఉంది. అక్కినేని నాగేశ్వరరావు సినీ జీవితాన్ని ప్రభావితం చేసిన అతి ముఖ్యుల్లో దుక్కిపాటి ఒక్కరు. అక్కినేనికి చిత్రసీమలో మార్గదర్శిగా నిలచి ఆయన నటునిగా సినీ చరిత్రలో నిలచి పోయేలా చేయడంలో ప్రధాన భూమిక పోషించారు దుక్కిపాటి. అన్నపూర్ణ పిక్చర్స్ పతాకంపై సినిమాలు సిర్మించిన ప్రముఖ తెలుగు నిర్మాత. దుక్కిపాటి 1951సెప్టెంబరు10వ తేదీన అక్కినేని నాగేశ్వరరావు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కొరటాల ప్రకాశరావు టి.వి.ఎ.సూర్యారావు లతో కలసి అన్నపూర్ణ పిక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ సంస్థను స్థాపించి, మొదటి ప్రయత్నంగా "దొంగరాముడు" సినిమాను తీశారు. దుక్కిపాటి తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి అన్నపూర్ణ పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్ ను చేశారు. కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెయ్యేరు గ్రామంలో దుక్కిపాటి మధుసూదనరావు జూలై 27, 1917 న సంపన్న వ్యవసాయ కుటుంబంలో గంగాజలం, సీతారామస్వామి దంపతులకు జన్మించారు. బందరు నోబుల్ కళాశాలలో బి.ఏ చదివారు. ఆంధ్రా యూనివర్సిటీ స్థాయిలో ఇంగ్లీష్ సబ్జెక్ట్ లో యూనివర్సిటీ గోల్డ్ మెడల్ సాధించారు. చదువు పూర్తి చేసుకున్న దుక్కిపాటి, తాను కార్యదర్శిగా ఎక్సెల్సియల్ క్లబ్బు అనే నాటక సంస్థను ప్రారంభించారు. కోడూరి అచ్చయ్య, ఎం.ఆర్.అప్పారావు వంటి మిత్రులతో కలసి ఆ క్లబ్బు పక్షాన నాటకాలు విరివిగా ప్రదర్శించారు.ఎక్సెల్సియల్ క్లబ్బులో దుక్కిపాటితో పాటు పెండ్యాల, బుద్ధిరాజు శ్రీరామమూర్తి వంటివారు ఉండేవారు. వారి సహకారంతో ఆయన ఆశాజ్యోతి, సత్యాన్వేషణ, తెలుగుతల్లి వంటి సాంఘిక నాటకాలను రాయించి చేపట్టారు. అవి ఘన విజయాలను నమోదు చేసుకున్నాయి. ఆ సమయంలో దుక్కిపాటికి అక్కినేనితో పరిచయం విచిత్రంగా కలిగింది. అప్పటికే అక్కినేని ధర్మపత్ని చిత్రంలో నటించి వెనక్కి వచ్చేశారు. బుద్ధిరాజు శ్రీరామమూర్తి సలహాతో 'విప్రనారాయణ' నాటకంలో దేవదేవి పాత్ర పోషిస్తున్నారు. ఆ నాటక ప్రదర్శన చూసిన దుక్కిపాటి, తమకు కథానాయిక/స్త్రీ పాత్ర లేని లోటు తీరిందని అక్కినేనిని హీరోయిన్ని చేశారు. అలా వారంతా నాటకాల్లో బిజీగా ఉన్నప్పుడే ఘంటసాల బలరామయ్య ఓ రైల్వేస్టేషన్లో అక్కినేనిని చూసి తన సినిమాకు ఆయనే తగిన వ్యక్తి అని నిర్ధారించుకొని చిరునామా తీసుకొన్నారు. తర్వాత గుడివాడకు వచ్చి అక్కినేనికి కబురు చేశారు. దుక్కిపాటి, రామబ్రహ్మం (అక్కినేని సోదరుడు) ఇద్దరూ అక్కినేనిని ఘంటసాల బలరామయ్య వద్దకు తీసుకెళ్లారు. ఆయన వారిని మద్రాసు కొచ్చి 'ప్రతిభ' ఆఫీసులో సంప్రదించ మన్నారు. దుక్కిపాటి, మరో మిత్రుడు సూర్యప్రకాశరావుతో కలసి అక్కినేనిని తీసుకొని మద్రాసులో 'ప్రతిభ' ఆఫీసుకు వెళ్లగా, పేకేటి అక్కినేని స్వాగతించారు. అలా 'సీతారామ జననంలో అక్కినేని హీరో అయ్యారు. ఆ తర్వాత దుక్కిపాటి, బలరామయ్య, చల్లపల్లి రాజాలతో కలసి గూడవల్లి రామబ్రహ్మం దగ్గరకెళ్లి అక్కినేనిని 'మాయాలోకం'లో చిత్రానికి తీసుకొమ్మని సూచించారు. దుక్కిపాటి మధుసూదనరావు తనని అమ్మకన్నా మిన్నగా పెంచి పోషించిన సవతితల్లి "అన్నపూర్ణ" పేరుతో నిర్మాణ సంస్థను ప్రారంభించారు. దానికి అక్కినేని నాగేశ్వరరావుని ఛైర్మన్ని చేశారు. ఆ సంస్థ ద్వారా తొలిసారి "దొంగరాముడు" చిత్రం నిర్మించారు. కె.వి.రెడ్డి దర్శకత్వంలో అక్కినేని, సావిత్రల జంట కన్నుల పండువుగా నటించడంతో అది ఘనవిజయం సాధించింది. దుక్కిపాటి ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. తోడికోడళ్ళు, మాంగల్యబలం, వెలుగునీడలు, చదువుకున్న అమ్మాయిలు, ఇద్దరు మిత్రులు, డాక్టర్ చక్రవర్తి, ఆత్మ గౌరవం, పూలరంగడు, విచిత్రబంధం, ప్రేమలేఖలు, రాధాకృష్ణ, పెళ్లీడు పిల్లలు, అమెరికా అబ్బాయి... వంటి అద్భుతమైన చిత్రాలెన్నో దుక్కిపాటి నిర్మించారు. డాక్టర్ చక్రవర్తి చిత్రం రాష్ట్ర ప్రభుత్వం నెలకొల్పిన తొలి నంది అవార్డును అందుకోవడం విశేషం. అధిక చిత్రాలు ఘనవిజయం సాధించాయనడంలో సందేహం లేదు. తెలుగులో ద్విపాత్రాభినయం చేసిన మొదటి సినిమా "ఇద్దరు మిత్రులు". అన్నపూర్ణ సంస్థ నిర్మించే సినిమాలకు ఎక్కువగా ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వం వహించే వారు. దుక్కిపాటి తన సినిమాలలో కొత్రపాటి గంగాధరరావు, యుద్దనపూడి సులోచనరాణి, గొల్లపూడి మారుతీరావు, ముప్పాళ్ల రంగనాయకమ్మ (సంభాషణల రచయిత్రి), కె.విశ్వనాథ్ (దర్శకుడు), ఆశాలత కులకర్ణి, జి. రామకృష్ణ, జీడిగుంట రామచంద్ర మూర్తి, శారద వంటి కళాకారులను పరిచయం చేశారు. తెలుగు చలనచిత్ర పరిశ్రమ హైదరాబాద్‌కు తరలి రావడానికి అక్కినేనితోపాటు దుక్కిపాటి మధుసూదనరావు ఎంతో కృషి చేశారు. అందుకే ప్రతిష్ఠాత్మకమైన రఘుపతి వెంకయ్య అవార్డుతో రాష్ట్ర ప్రభుత్వం ఆయన్ని సత్కరించింది. అలా దుక్కిపాటి, అక్కినేని ఇద్దరూ తమ సంబంధం, బంధం, అనుబంధం అద్వితీయం అని నిరూపించారు. దుక్కిపాటి 90 యేళ్ళ వయసులో 26 మార్చి, 2006 రోజున మరణించారు.

# అమెరికా ఆధిపత్యానికి బీటలు

ప్రపంచం మీద పెత్తనం చెలాయిస్తున్న శక్తులు తమ ప్రచార దిశను మార్చుకున్నట్టుంది. నిన్నటిదాకా అంతర్జాతీయ వాణిజ్యం మీద ఏ దేశమూ ఎటువంటి ఆంక్షలూ విధించకూడదని, ఆంక్షలు లేని వాణిజ్యం భాగస్వాము లందరికీ ప్రయోజనకరంగా ఉంటుందని చెప్పారు. ఇప్పుడు తమ తమ దేశాల ప్రయోజనాలను రక్షించుకోవడమే ప్రధానంగా మారినట్టు కనిపిస్తోంది. దానితోబాటు పాత కాలపు వలసాధిపత్య భావాలను కూడా మళ్ళీ ప్రకటిస్తున్నారు. ఈ ప్రపంచాన్ని శాసించే హక్కు తమకే ఉందన్నట్టు ప్రవర్తిస్తున్నారు. అమెరికా వివిధ దేశాలతో జరిపే వాణిజ్యంలో ఆ దేశాల నుండి దిగుమతి చేసుకునే సరుకులే ఎక్కువ. అమెరికా నుండి ఆ దేశాలకు జరిగే ఎగుమతులు తక్కువ. ఇప్పుడు ట్రంప్ అటువంటి దేశాల నుండి వచ్చే దిగుమతులపై అధిక సుంకాలను విధిస్తున్నాడు. ఈ చర్యల్లో ఆర్థిక హేతుబద్ధత కన్నా ప్రజలను ఆకట్టుకోవడమే ప్రధానంగా కనిపిస్తోంది. గతంలో అమెరికా చాలా ఉదారంగా ఇతర దేశాల ఎడల వ్యవహరించినట్టు, దానివలన ఆ దేశాలన్నీ ప్రయోజనాలు పొందినట్టు, ఇప్పుడు అమెరికా తన స్వంత దేశపు పరిశ్రమల రక్షణకు, తన స్వంత కార్మికుల ప్రయోజనాలకు అధిక ప్రాధాన్యతను ఇవ్వడానికి సుంకాల పెంపు తప్పదన్నట్టు ఈ నాటకం నడుస్తోంది. పెట్టుబడి ఎప్పుడూ రంగులు మారుస్తూనే వుంటుంది. నయా ఉదారవాద శకం ప్రపంచం మీద తన విధానాలను రుద్దడానికి ఐఎంఎఫ్, ప్రపంచబ్యాంక్ వంటి సంస్థలను సాధనాలుగా వాడుకోవడంతో ఆవిష్కరించబడింది. ప్రపంచంలో ఎక్కడెక్కడ చౌకగా కార్మికుల శ్రమను కొల్లగొట్టవచ్చో, అక్కడికల్లా ప్రపంచ పెట్టుబడి తరలిపోయింది. ఎక్కడ సహజ వనరులు చౌకగా దొరుకుతాయో అక్కడ వాటిని చేజిక్కించుకుంది. ఒకదాని వెంట మరొకటిగా దేశాలు ఈ నయా ఉదారవాద పెత్తనానికి లొంగిపోయాయి. పోటీ ప్రపంచం అనే పేరుతో తమ తమ దేశాల ఆర్థిక వ్యవస్థల మీద తమకున్న నియంత్రణను విడిచిపెట్టి, తమ పాలనా విధానాలను తామే రూపొందించుకునే హక్కును సైతం గాలికొదిలేశాయి. దిగుమతుల మీద ఆంక్షలు ఎప్పుడైతే సడలించడం జరిగిందో అప్పుడు ఆ యా దేశాల్లోకి పెద్దపెట్టున సరుకులు వచ్చిపడడం మొదలైంది. దాని వలన దేశీయ పరిశ్రమలు దెబ్బ తిన్నాయి. ఈ విధానాలకు లోబడి వ్యవహరించడానికి నిరాకరించిన చైనా వ్యూహాత్మకంగా తన స్వంత శక్తి సామర్థ్యాలను పెంచుకోవడం మీద కేంద్రీకరించింది. ప్రపంచ మార్కెట్‌లో పోటీ పడగల సామర్థ్యాన్ని పెంచుకుంది.

చాలామంది ఆర్థిక వ్యాఖ్యాతలు చైనా బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగిందన్న వాస్తవాన్ని గుర్తిస్తున్నారు కాని అలా ఎదగడానికి కారణం చైనా నయా ఉదారవాద విధానాల చట్రంలో ఇమిడేందుకు తిరస్కరించి తన స్వంత విధానాలను అమలు చేయడమేనన్న వాస్తవాన్ని మాత్రం గుర్తించరు. ప్రస్తుతం జి–7 దేశాలు నమోదు చేస్తున్న ఆర్థిక వృద్ధిరేటు కన్నా ఎక్కువ వృద్ధిరేటుతో ఉన్న దేశాలు బ్రిక్స్ కూటమిలో భాగస్వాములుగా ఉన్నాయి. అమెరికా అగ్ర స్థానం క్రమంగా చేజారుతోంది. అందుకే దిక్కు తోచని స్థితిలో పడి గతంలో తాను ప్రవేశపెట్టిన స్వేచ్ఛా వాణిజ్య సూత్రాలను ఇప్పుడు తానే ఉల్లంఘిస్తోంది. అంతర్జాతీయ పెట్టుబడి ప్రయోజనాల గురించి మాట్లాడుతూ వచ్చిన అమెరికా ఇప్పుడు 'జాతీయ ప్రయోజనాల' గురించి మాట్లాడుతోంది. ఎంత గొప్పగా జాతీయ ప్రయోజనాల గురించి మాట్లాడినా, అదనంగా విధించిన సుంకాల వలన అమెరికాకు దిగుమతి అయ్యే సరుకుల ధరలు పెరుగుతాయి. దానివలన అమెరికన్ పౌరులు ఎక్కువ సొమ్ము వెచ్చించాల్సి వస్తుంది. ఇంకో పక్క ఈ కొత్త సుంకాలపై అంతర్జాతీయ పెట్టుబడి ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో, ఆ యా దేశాలు అమెరికాతో తమ వాణిజ్య సంబంధాలను ఏ విధంగా మార్చుకుంటారో చూడాలి. దీని పర్యవసానాలను అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి ఏ విధంగా స్వీకరిస్తుందో అదీ చూడాలి. వాణిజ్య సంబంధాలలో పెరుగుతున్న అనిశ్చిత పరిస్థితులు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించిన ఉత్పత్తి, సరఫరా చెయిన్లను ఏ విధంగా దెబ్బ తీస్తాయో అది కూడా పరిశీలించాలి. ప్రస్తుతం అమెరికా, భారత్‌ల మధ్య జరుగుతున్న వాణిజ్య చర్చలు రానున్న కాలంలో ఇరు దేశాల వాణిజ్య సంబంధాలపై ఏ విధమైన ప్రభావాన్ని చూపుతాయో చూడాలి.

భారతదేశానికి, అమెరికాకు నడుమ 125 బిలియన్ల డాలర్ల (12,500 కోట్ల డాలర్లు లేదా రూ.10, 79,500 కోట్లు) వాణిజ్యం సాగుతోంది. అమెరికాకు భారతదేశం ఎగుమతి చేసే సరుకులపై విధించే సగటు సుంకం ఇప్పుడు 2.8 శాతం ఉంది. అదే అమెరికా భారతదేశానికి ఎగుమతి చేసే సరుకుల మీద సగటు సుంకం 7.7 శాతం ఉంది. ఇప్పుడు అమెరికా కూడా భారతదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకుల మీద 7.7 శాతానికి సుంకాన్ని పెంచనుంది. దీని వలన వివిధ రంగాలలో వివిధ రకాలుగా ప్రభావం పడుతుంది. ట్రంప్ కోరుతున్నట్టు అమెరికా నుండి మనకు దిగుమతి చేసుకునే సరుకులపై మనం సుంకాన్ని గనుక తగ్గిస్తే అప్పుడు అక్కడి నుండి ఎక్కువగా దిగుమతి అయ్యే వ్యవసాయ ఉత్పత్తులు భారతీయ మార్కెట్ లో చౌకగా లభిస్తాయి. మన స్వదేశీ వ్యవసాయ ఉత్పత్తులకు రేట్లు ఇంకా తగ్గిపోతాయి. అదే మనదేశం నుండి ఎగుమతి అయ్యే సరుకులపై అమెరికా ఎక్కువ సుంకాన్ని విధిస్తే ఇక్కడి నుండి మనం పంపే ఆటో విడి భాగాలు, మాంసం తదితర ప్రాసెస్డ్ ఆహార ఉత్పత్తులు, వజ్రాలు, బంగారు ఆభరణాలు, రసాయనాలు, ఔషధాలు వంటివి మరింత ఖరీదౌతాయి. అప్పుడు వాటికి అమెరికాలో డిమాండ్ తగ్గుతుంది. ఒక తాజా అధ్యయనం ప్రకారం మన దేశం నుండి ఎగుమతి చేసే ప్రాసెస్డ్ ఫుడ్ మీద సుంకం 32.37 శాతం పెరుగుతుంది. అదే విధంగా ఆటో విడి భాగాల మీద 23.10 శాతం, వజ్రాలు, ఆభరణాల మీద 13.32 శాతం, రసాయనాలు, ఔషధాల మీద 8.63 శాతం పెరుగుతుంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ వస్తువుల మీద, లెదర్, పేపర్, గ్లాస్, ప్లాస్టిక్ వస్తువుల మీద, జౌళి, దుస్తుల మీద, యంత్రాల మీద, కంప్యూటర్ తయారీలో ఉపయోగించే ఖనిజాల మీద, వివిధ రకాల లోహాల మీద సుంకాలు పెరుగుతాయి. సుంకాలు పెరిగితే మనం ఎగుమతి చేసే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని ఫలితంగా మన ఎగుమతులు తగ్గవచ్చు. మరోపక్క అమెరికా తాను భారతదేశానికి ఎగుమతి చేసే వ్యవసాయోత్పత్తుల మీద విధిస్తున్న సుంకాన్ని తగ్గించాలని పట్టుబడుతోంది. ప్రస్తుతం ఇండియా నుండి అమెరికాకు ఎగుమతి అయ్యే వ్యవసాయోత్పత్తుల మీద అక్కడ 5.3 శాతం సుంకం పడుతోంది. అదే అమెరికా నుండి ఇండియాకు వచ్చే వ్యవసాయోత్పత్తుల మీద 37.7 శాతం సుంకం విధిస్తున్నాం. ఇప్పుడు గనుక అమెరికా కోరిన విధంగా అక్కడి నుండి వచ్చే దిగుమతులమీద సుంకాన్ని 5.3 శాతానికి తగ్గిస్తే అది మన భారతీయ రైతుల పాలిట వినాశనకరంగా మారుతుంది. అమెరికా తన వ్యవసాయ రంగానికి భారీగా సబ్సిడీలు ఇస్తోంది. అక్కడి అగ్రో–ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలోని గుత్తాధిపతులు ఆ సబ్సిడీలను ఉపయోగించుకుని భారతీయ మార్కెట్లను తేలికగా ఆక్రమిస్తారు. దాని ఫలితంగా ఇక్కడ ఉన్న చిన్న చిన్న రైతులు, చిన్న ఉత్పత్తిదారులు చితికిపోతారు. ఇప్పటికే వినిమయ సరుకుల ఉత్పత్తి రంగంలో దిగుమతుల దాడి ఫలితంగా దేశీయ పరిశ్రమలు దారుణంగా దెబ్బ తినిపోయాయి. ఇకపైన రైతుల పరిస్థితీ అలాగే అవుతుంది. ఏ దేశానికి ఆ దేశం తన జాతీయ అవసరాల రీత్యా, ప్రత్యేకతల రీత్యా సుంకాలను విధిస్తుంది. దానికి భిన్నంగా అగ్రరాజ్యం ప్రయోజనాల కోసం సుంకాల విధానాన్ని మార్చితే దాని ప్రతికూల ప్రభావం దేశంలోని ప్రజల మీద తీవ్రంగా పడుతుంది.

ప్రతీకార చర్యలుగా సుంకాలను విధించడం, అనుమతులు లేని కార్మికులను వెనక్కి పంపివేయడం, కెనడా, గ్రీన్‌లాండ్, పనామా, గాజా భూభాగాలను స్వాధీనం చేసుకుంటామని ప్రకటించడం, పరిశోధనల మీద ఖర్చులకు కోత పెట్టడం వంటి ట్రంప్ చర్యలకు మీడియా బాగా ప్రచారం ఇస్తోంది. ఇవన్నీ తాత్కాలిక స్వభావం కలిగిన చర్యలే. వీటి వెనుక అమెరికా ఎదుర్కొంటున్న సంక్షోభపు తీవ్రతను కప్పిపుచ్చుతున్నారు. అమెరికా ఆర్థిక వ్యవస్థ నిజానికి తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయి వుంది. రాబోయే రెండేళ్లలో దాని ఆర్థిక మందగమనం మరింత ఎక్కువ కానుంది. ఇప్పుడు మూడవ ప్రపంచ దేశాలతో జరుగుతున్న చర్చల పర్యవసానంగా అమెరికా వాణిజ్యం ఎంత మేరకు పుంజుకోగలదో వేచి చూడాలి. కాని ఇప్పుడు అమెరికన్ మార్కెట్‌లో నెలకొన్న మాంద్యం, దేశీయ వనరుల, పెట్టుబడుల వృద్ధి బాగా దెబ్బ తినడం చూస్తే అమెరికన్ పెత్తనానికి చివరి రోజులు దగ్గరపడ్డాయని అనిపిస్తుంది. అమెరికాలో కార్మికవర్గం నిజ వేతనాలు బాగా దెబ్బ తినిపోవడం, మరోవైపు కార్పొరేట్లు సూపర్ లాభాలకు పడగలెత్తడం వల్లే డెమాక్రాట్లు ఎన్నికల్లో ఓడిపోయారు. నిజానికి వాళ్ళ దగ్గర రిపబ్లికన్లు ప్రతిపాదించిన మితవాద ఎజెండాకు ప్రత్యామ్నాయమైన ఎజెండా అంటూ ఏదీ లేదు. ఈ రెండు పార్టీల నడుమ ఉన్న విధానపరమైన తేడా దాదాపు శూన్యం. నిస్సహాయులమై పోయామని భావిస్తున్న అమెరికన్ పౌరులకు ట్రంప్ ప్రకటించిన రక్షణాత్మక విధానాలు ఒకింత ఆశను కల్పించాయి. ఆ ఆశను నిలబెట్టుకోడానికే ట్రంప్ ఇప్పుడు తాను అమెరికన్ పరిశ్రమలను, అమెరికన్ కార్మికుల ఉద్యోగాలను కాపాడేందుకు పాటు పడుతున్నట్టు నమ్మించడానికి ప్రయత్నిస్తున్నాడు. రెండవ ప్రపంచ యుద్ధ కాలంలో న్యూ డీల్ పేరిట కీన్షియన్ విధానాలు అమలైన కాలంలో అమెరికన్ కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులు, సదుపాయాలు గత ఏభై ఏళ్ళ కాలంలో క్రమంగా కరిగిపోయాయి. గత రెండు దశాబ్దాల కాలంలో కార్మికుల నిజవేతనాలు బాగా పడిపోయాయి. కార్పొరేట్ల లాభాలు బాగా పెరిగాయి. ఇప్పుడు దిగుమతుల మీద అమెరికా విధిస్తున్న అదనపు సుంకాల వలన దేశీయంగా ఉత్పత్తి అయ్యే సరుకులకు డిమాండ్ కొంతమేరకు పెరిగి కొన్ని ఉద్యోగాలు కలగవచ్చు. కాని అదనపు సుంకాల వలన దిగుమతి అయే సరుకుల ధరలు పెరుగుతాయి. దాని భారం మళ్ళీ కార్మిక వర్గం మీదనే పడుతుంది. అప్పుడు వారి జీతాలను గనుక పెంచితే అమెరికన్ ఉత్పత్తుల ధరలు పెరిగి వాటి డిమాండ్ తగ్గుతుంది. దాని వలన ఉపాధి అవకాశాలు తగ్గిపోతాయి. ఒకవేళ జీతాలను పెంచకపోతే కార్మికవర్గం సంక్షోభ భారాన్ని నేరుగా మోయవలసి వస్తుంది. ఏది జరిగినా దెబ్బ తినిపోయేది కార్మికవర్గమే. ఇప్పుడు కార్మికవర్గం ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ చూసినా కార్పొరేట్ల దోపిడీకి బలైపోవడమే కనిపిస్తోంది. ఆ కార్పొరేట్లు స్వదేశీయులా, లేక బహుళజాతి సంస్థలా అన్నదానితో నిమిత్తం లేదు. అయితే ప్రభుత్వాలు మాత్రం 'జాతీయ ప్రయోజనాలు' అన్న ముసుగులో ఈ కార్పొరేట్ల దోపిడీని ప్రజలు గమనించకుండా దాచిపెడుతున్నాయి.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem


# ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను సందర్శించిన జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

లక్ష్య సాధనకు ఏకాగ్రత, పట్టుదలతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రావిణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ బాలసముద్రంలోని ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ను జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య సందర్శించారు. ఈ సందర్భంగా కార్యాలయంలో సంబంధిత శాఖ అధికారులతో కలెక్టర్ సమావేశమై స్టడీ సర్కిల్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. స్టడీ సర్కిల్ లోని విద్యార్థుల డార్మెట్రీ, లైబ్రరీ, డైనింగ్ హాల్, వంట గది కలెక్టర్ పరిశీలించారు. స్టడీ సర్కిల్ ఉద్యోగార్థులకు 75 రోజుల పాటు చేపట్టిన ఉచిత శిక్షణా తరగతులకు కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదటి సారి పోటీ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులకు అనుసరించాల్సిన వ్యూహాన్ని గురించి కలెక్టర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎప్పుడు శ్రమపై దృష్టి పెట్టాలని, ఖచ్చితంగా ఫలితం వస్తుందని తెలిపారు. సిలబస్‌ను అనుసరించాలని కలెక్టర్ అన్నారు. ఒకరినొకరు సహకరించుకోవాలని, తమకు తెలిసిన విషయాలు ఒకరినొకరు పంచుకోవాలని ఆమె అన్నారు. ఇంటిని, చదువును బ్యాలన్స్ చేసుకోవాలన్నారు. నిరాశ, నిస్పృహలకు లోనుకావద్దని, ఆశావాహ దృక్పథంతో ముందుకు వెళ్లాలని ప్రభుత్వ ఉద్యోగాల సాధిన 3, 6 నెలలలో పూర్తయ్యేవి కావని, నిరంతర ప్రక్రియగా సిద్ధమయి ఉండాలన్నారు. మొదటి సారి సాధించలేకపోయిన రెండవ, మూడవ సారి ప్రయత్నం చేస్తూనే ఉండాలని అన్నారు. 75 రోజుల పాటు శిక్షణ పూర్తయినప్పటికి స్టడీ సర్కిల్ శిక్షణ సిబ్బందితో ఎల్లప్పుడు తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని, నోటిఫికేషన్‌లపై ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండానలన్నారు. శిక్షణ కేంద్రం నుండి తమ తమ ఇండ్లకు వెల్లినప్పటికి బ్యాచ్‌లో ఉన్న విద్యార్థులతో వాట్సాప్ గ్రూప్ ఏర్పాటు చేసి ఆప్‌డేట్ సమాచారం అందించడం జరుగుతుందన్నారు. పరిస్థితులు లక్ష్య సాధనకు అడ్డంకులు కావని, అవకాశాలను విజయాలుగా మలచుకోవాలని అన్నారు. మానసికంగా దృడంగా ఉండాలని, సమస్యలకు ఆందోళన చెందకుండా, పరిష్కారానికి యోచన చేయాలన్నారు. లక్ష్య సాధనకు వనరులు ఎప్పుడు అడ్డంకి కాదని ఆమె తెలిపారు. శిక్షణా కేంద్రంలో ఇంకా కావలసిన వసతులును సమకూర్చడం జరుగుతుందని, వనరులు సృష్టించుకోవాలని, అవకాశాలు విజయానికి మెట్టుగా మలచుకోవాలని కలెక్టర్ అన్నారు. ఉద్యోగార్థుల సందేహాలు, అనుసరించాల్సిన విధి విధానలపై విద్యార్థులకు కలెక్టర్ నివృత్తి చేశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడుతూ అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ వెంట డిటిడిఓ ప్రేమకళా, ఏసీఎం సారయ్య దొర, ట్రైబల్ వెల్ఫేర్ స్టడీ సర్కిల్ ప్రిన్సిపల్ లింగాల శ్రీరాములు, తదితరులు ఉన్నారు.





## కేయూ పార్ట్ టైం నోటిఫికేషన్ రిక్రూట్మెంట్‌కి
# గవర్నమెంట్ వెంటనే అనుమతివ్వాలి

**కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాలు, డాక్టరేట్ అసోసియేషన్**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

కాకతీయ యూనివర్సిటీలోని గ్రంథాలయ ఆవరణలో విద్యార్థి సంఘాలు, కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అత్యవసర సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ డాక్టర్ వడ్డేపల్లి మధు, భారతీయ రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు పాలమాకుల కొమురయ్య, మద్దిరాల మోహన్ రెడ్డి, మహమ్మద్ పాషా మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల నుండి కాకతీయ యూనివర్సిటీలో పార్ట్ టైం నోటిఫికేషన్ లేదు, దీనివల్ల కాకతీయ యూనివర్సిటీకి ఎన్నో ఆశయాలతోటి లక్ష్యాలు తోటి అడ్మిషన్ పొందిన విద్యార్థులకు నిరాశ ఎదురవుతుంది, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంలో యూనివర్సిటీ అధికారులు విఫలమైందన్నారు, విద్యార్థుల నుండి డిపార్ట్మెంటల్ ఫీజు మెస్ ఫీజు హాస్టల్ ఫీజు ముక్కు పిండి వసూలు చేస్తున్నారు కానీ వారికి నాణ్యమైనటువంటి విద్యను అందించడం లేదు, విద్యార్థులు రోడ్లమీదకి వచ్చి పాఠాలు బోధించాలని గొడవ చేస్తున్నారు, ఒకప్పుడు కాకతీయ యూనివర్సిటీలో 400 మంది ప్రొఫెసర్ ఉండేవారు, కానీ ఇప్పుడు 72 మంది మాత్రమే ఉన్నారు, చాలామంది ప్రొఫెసర్స్ రిటైర్ అయ్యారు, మిగతా ప్రొఫెసర్ నామినేటెడ్ పదవుల వలన వారికి పాఠాలు బోధించడానికి సమయం ఉండడం లేదు, కావున విద్యార్థుల భవిష్యత్తును కాకతీయ యూనివర్సిటీని అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని పార్ట్ టైం రిక్రూట్మెంట్ చేసుకోవడానికి, వెంటనే పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ గౌరవ ఉపకులపతి ప్రతాపరెడ్డి కూడా నిత్యం నిర్లక్ష్యం వహిస్తూ, గడిచిన ఆరు నెలల నుండి చేసిన అభివృద్ధి కూడా ఏమీ లేదు. ఇదే నిర్లక్ష్యం వహిస్తే యూనివర్సిటీ అభివృద్ధిలో మరో పదేళ్లు వెనక్కి వెళ్లే అవకాశం ఉంది. దీనిపై వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేరాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు, స్థానిక మంత్రివర్యులు కొండా సురేఖ, ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రివర్యులు రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి పార్టీ నోటిఫికేషన్ రిక్రూమెంట్ చేసుకోవడానికి పర్మిషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాకతీయ యూనివర్సిటీలోని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అనేక రాస్తారోకోలు, ధర్నాలు, టెంటు వేసి ఉద్యమాలు చేస్తామని, కాకతీయ యూనివర్సిటీ పరిపాలనను స్తంభింప చేస్తామని, పార్ట్ టైం నోటిఫికేషన్ గురించి మరో ఉద్యమాన్ని ప్రారంభిస్తామని, హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో భారతీయ రాష్ట్ర సమితి హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్ డాక్టర్ ఆరూరి రంజిత్, డాక్టర్ వంగ మల్లేష్ గౌడ్, డాక్టర్ ఉర్సు రాజేందర్, అనిల్, సునీల్, సురేష్, రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రాథమిక ఆరోగ్య కేంద్రల ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివ రావు మంగళవారం ఆకస్మికంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపూర్, పిసిపి ఎన్ డిటి స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేయడం జరిగినది. ఖానాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి సిబ్బంది సమయపాలన, హాజరు పట్టికను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగినది. అనంతరం సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి ఆరోగ్య మహిళా క్లినిక్ ద్వారా అందించు సేవల గురించి వివరించడం, ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని అన్నారు. ప్రతి ఉద్యోగి తన ఉద్యోగ ధర్మం ను నిర్వర్తిస్తూ ప్రజలకు సేవలు అందించాలని సమయపాలన పాటించాలని తెలిపినారు. ఎవరైనా విధుల పట్ల అలసత్వం, నిర్లక్ష్యం వహిస్తే వారిపైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు. అనంతరం నర్సంపేటలో మమత నర్సింగ్ హోమ్, మల్లికా నర్సింగ్ హోమ్, కరుణ శ్రీ హాస్పిటల్ లో ఉన్నటువంటి గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పర్యటించి ఎవరైనా గర్భస్త లింగ నిర్ధారణ చేసినట్లయితే వారి పైన చట్టప్రకారము చర్యలు తీసుకుంటామని తెలిపినారు. ప్రతి ప్రైవేటు క్లినికులు, ఆసుపత్రులు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకొని అందులో నిర్వహించవలసిన రికార్డ్స్ లను సక్రమంగా నిర్వహించనట్లయితే వారి పైన తగిన చర్యలు మరియు ఫైన్స్ వేయబడనని, ప్రజలు లింగ నిర్ధారణ పరీక్షలకు ముందుకు రాకుండా ఆడ శిశువులను రక్షించాలని కోరుతూ గర్భస్థ పిండ లింగ నిర్ధారణ కేంద్రాలలో పరీక్షలు చేయి గైనకాలజిస్టులు, రేడియాలజిస్టులు వారికి, వారి కుటుంబ సభ్యులకు తగిన అవగాహన కల్పించి లింగ నిర్ధారణకు దూరంగా ఉంచాలని, ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో అవసరమైతే తప్ప అనవసరమైన శస్త్ర చికిత్సలు చేయకుండా సాధారణ ప్రసవములు చేయాలని కోరారు. అనవసరంగా శస్ర చికిత్సలు చేసినట్లయితే వారి పైన కఠిన చర్యలు ఉంటాయని తెలిపినారు. ప్రజలు ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే ప్రభుత్వము నెలకొల్పిన ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యం చేయించుకొని ఆర్థికంగా నిలదుక్కు కోవాలని కోరినారు. ఎండాకాలంలో నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, చర్మవ్యాధులు వడ దెబ్బ వచ్చే అవకాశాలు ఉన్నాయి కాబట్టి వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తగిన చికిత్సలు చేయించుకొని ఆరోగ్యవంతంగా ఉండాలని కోరినారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ సాంబశివరావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అధికారి డాక్టర్ అరుణ్ మాత శిశు సంరక్షణ అధికారిని డాక్టర్ అర్చన, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, నాగరాజు, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# అర్ధరాత్రి బిర్యానీ సెంటర్ లో పేలుడు

**ఘటనపై విచారణ చేస్తున్న పోలీసులు**

నల్లగొండ, మార్చి25(ఆర్ఎన్ఎ): ఓ బిర్యానీ సెంటర్‌లో అర్ధరాత్రి భారీ పేలుడు సంభవించడంతో చుట్టుపక్కలవారు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. ఈ సంఘటన నల్లగొండలోని హైదరాబాద్ రోడ్డులోని పూజిత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న హాట్ బకెట్ బిర్యానీ సెంటర్‌లో చోటుచేసుకుంది. పేలుడు ధాటికి షెటర్ గేటుతోసహా లోపల ఉన్న సామాన్లు రోడ్డుపై చెల్లా చెదురుగా పడ్డాయి. అర్ధరాత్రి సమయంలో ఈ ఘటన చోటుచేసుకోవడంతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరుగలేదు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది ఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపు చేశారు. పేలుడుకు గల కారణాలు తెలియరాలేదు. అయితే గ్యాస్ సిలిండర్ పేలిందా లేదా షార్ట్ సర్క్యూట్ అయ్యిందా అనే కోణంలో పోలీసుల దర్యాప్తు చేస్తున్నారు. రంజాన్ మాసం సందర్భంగా అర్ధరాత్రి వరకు షాప్ తెరిచే ఉన్నదని, షాప్ బందచేసిన 15 నిమిషాలకు ఈ పేలుడు జరిగినట్లు పోలీసులు తెలిపారు. గ్యాస్ సిలిండర్ అయితే ఏమీ పేలలేదని, మరేదైనా కుట్ర కోణం దాగి ఉందా అని పోలీసులు ఆరాతీస్తున్నారు.

# భరోసా షీ టీం కేంద్రాలను సందర్శించిన క్రైమ్స్ డిసిపి




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ క్రైమ్ డిసిపి గా నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన బి జనార్ధన్ మంగళవారం రంగంపేటలోని భరోసా మరియు షీ టీం కేంద్రాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ సువర్ణ, సుజాతలు పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం లైంగిక దాడులకు గురైన మహిళలు బాలికలు యువతలకు భరోసా కేంద్రం ద్వారా అందిస్తున్న సేవలను రెస్పెక్టర్ సువర్ణ డిసిపికి వివరించారు. అలాగే షీ టీం పనితీరు తో పాటు మహిళల భద్రత కోసం తీసుకున్న చర్యలు అలాగే చర్యలపై ప్రజలకు అవగాహన కోసం చేపడుతున్న కార్యక్రమాలపై ఇన్స్ స్పెక్టర్ సుజాత డిసిపికి వివరించారు.

# కిట్స్‌లో యువతకి సైబర్ నేరాలపై అవగాహన సదస్సు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

జాగృతి పోలీస్ కళా బృందం వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపిఎస్ ఆదేశాల మేరకు మంగళవారం కేయూ పోలీస్ స్టేషన్ పరిధిలోని కిట్స్ కాలేజ్ లో యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్, మోసాలు, బారిన పడవద్దని, అలాగే చదువు యొక్క ప్రాముఖ్యత, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి, రోడ్డు ప్రమాదాలు, డయల్100, షీ టీమ్స్, ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని, గురించి తెలియపరుస్తూ, సైబర్ మోసాల బారిన పడవద్దని, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు, గంజాయి, గుట్కా, డ్రగ్స్, మత్తు పదార్థాలకు, మాదక ద్రవ్యాలకు, దూమపానంకు దూరంగ వుంటామని, విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమానికి కేయూ ఎస్ఐ రవీందర్, కిట్స్ కాలేజ్ ఆంటీ డ్రగ్స్ కమిటీ అధ్యక్షులు, శ్రీధర్, నాగార్జున రెడ్డి కాలేజ్ అధ్యాపక బృందం, బ్లూ కోట్ కానిస్టేబుల్ ఆఫీసర్స్, కళాబృందం ఇంచార్జి ఉమెన్ ఎఎస్ఐ నాగమణి, సభ్యులు, హెడ్ కానిస్టేబుళ్లు విలియమ్, వెంకటేశ్వర్లు, రత్నయ్య, కానిస్టేబుల్ పూల్ సింగ్, హెూం గార్డ్స్, శ్రీనివాస్,విక్రమ్ రాజు, చిరంజీవి, కాలేజ్ స్టూడెంట్స్, ఇతరులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.

# అఘోరీతో వెళ్ళిన బీటెక్ యువతి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



తెలుగు రాష్ట్రాల్లో లేడీ అఘోరీ గురించి తెలియని వారు ఉండరు. ఆ మధ్య ఆమె వరుసగా ఆలయాలకు వెళ్లి అక్కడ నానా హంగామా చేసింది. అయితే కొద్దిరోజులుగా ఆమె పెద్దగా కనిపించడం లేదు. అయితే తాజాగా గుంటూరు జిల్లా మంగళగిరిలో బిటెక్ చదువుతున్న విద్యార్థిని అఘోరీగా మారటానికి ఇంటిలో నుంచి వెళ్ళిపోవడం కలకలం రేపుతోంది. ప్రియదర్శిని కాలేజ్ లో బిటెక్ చదివిన విద్యార్థినికి కొన్ని రోజుల క్రితం మంగళగిరికి వచ్చిన లేడీ అఘోరీతో పరిచయం ఏర్పడింది. ఆ తర్వాత కొద్దీ రోజుల పాటు విద్యార్థిని ఇంట్లోనే అఘోరీ బస చేసింది. ఆ క్రమంలో అఘోరికీ, యువతికి మధ్య సాన్నిహిత్యం పెరిగింది. రెండు రోజుల క్రితం మేజర్ అయిన యువతి తాను అఘోరీగా మారటానికి హైదరాబాద్ వెలుతున్నట్లు పోలీసులకు చెప్పి వెళ్ళింది. తాను మేజర్‌ను అని, అయితే తన తల్లిదండ్రులకు తాను అఘోరీగా మారటం ఇష్టం లేదని దీంతో ఇల్లు విడిచి వెళ్ళిపోతున్నట్లు చెప్పింది. తండ్రి కోటయ్య పోలీసులను ఆశ్రయించాడు. తన కూతురు కనిపించడం లేదంటూ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే అంతకుముందే ఆ యువతి పోలీసులకు తాను వెళ్ళిపోతున్నట్లు చెప్పడంతో అదే విషయాన్ని పోలీసులు తల్లిదండ్రులుకు చెప్పారు. దీంతో వారు కన్నీరు మున్నీరుగా విలపిస్తూ తమ కూతూరిని ఆఘోరి వశపరుచుకుందని ఆరోపించారు. అఘోరి చెర నుంచి తమ కూతురును విడిపించి తమకు అప్పగించాలని వేడుకుంటున్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# ఏప్రిల్ మొదటి వారంలో కొత్త నిబంధనలతో భూ భారతి చట్టం

**పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

గత ప్రభుత్వం అమలు చేసిన ధరణి స్థానంలో కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ భూ భారతి చట్టంను అమల్లోకి తీసుకొచ్చింది. ఇప్పటికే ఈ బిల్లుకు తెలంగాణ అసెంబ్లీ ఆమోదముద్ర వేసింది. దీంతో ఈ చట్టాన్ని పూర్తిస్థాయిలో అమల్లోకి తీసుకొచ్చే దిశగా రేవంత్ సర్కార్ ప్రయత్నాలు చేస్తోంది. ధరణి స్థానంలో భూభారతి వెబ్ పోర్టల్‌ను అందుబాటు లోకి తీసుకురానున్నారు. అయితే, ఈ నెలాఖరులో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతులమీదుగా ఈ పోర్టల్ ను ప్రారంభించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే, భూ భారతి చట్టం రూల్స్, ఎల్ఆర్ఎస్, తదితర విషయాలపై రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. ఏప్రిల్ మొదటి వారంలో భూభారతి చట్టం రూల్స్ విడుదల చేస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో మార్కెట్ వ్యాల్యూను కూడా సవరించనున్నట్లు తెలిపారు. గతంలో తీసు కున్న సాదా బైనామా అప్లికే షన్లనే పరిష్కరిస్తామని, కొత్తగా సాదా బైనామాలు తీసుకోమని మంత్రి క్లారిటీ ఇచ్చారు. మరోవైపు ఎల్ఆర్ఎస్ కు సంబంధించి వేగం పుంజుకున్నదని, 25శాతం రాయితీ ఈ నెలాఖరుతో ముగుస్తుందని చెప్పారు. ఎల్ఆర్ఎస్ రాయితీకి సంబంధించిన గడువును మరింత పొడిగించే దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోలేదని చెప్పారు. ఎల్ఆర్ఎస్ పేమెంట్ అయ్యాక సింగల్ కేసు కూడా మిస్ కాదని, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఎల్ఆర్ఎస్ క్రమబద్ధీకరణకు ధ్రువీకరణ పత్రం ఇస్తుందని చెప్పారు. అసైన్డ్ భూములకు యాజమాన్య హక్కులపైన కూడా భూ భారతి చట్టం అమల్లోకి వచ్చాక నిర్ణయం తీసుకుంటామని మంత్రి పొంగులేటి చెప్పారు. గ్రామ పాలన ఆఫీసర్ పాత వీఆర్వో, వీఆర్ఏలను తీసుకుంటామని, వారికి ఇంటర్ విద్యార్హతను నిర్ణయించనున్నట్లు తెలిపారు. ఇందుకోసం తెలుగులోనే ఎగ్జామ్ నిర్వహిస్తామని, పది వేల పోస్టుల్లో దాదాపు ఆరువేల మందికి పరీక్ష నిర్వహించే చాన్స్ ఉందని చెప్పారు.



# ప్రజల్లో పోలీసుల పట్ల గౌరవ మర్యాదలు పెంచే విధంగా నిజాయితీగా పనిచేయాలి

**పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

పోలీసుల గౌరవ మర్యాదలు పెంపోందించే విధంగా నిజాయితీగా పోలీస్ అధికారులు పనిచేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సూచించారు. వరంగల్ పోలీస్ కమిషనర్ మంగళవారం తొలిసారి అత్మకూర్ పోలీస్ స్టేషన్ సందర్శించారు. మంగళవారం ఉదయం పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లో ఏర్పాటు సిసి కెమెరాల కంట్రోల్ రూంలోని సిసి కెమెరాల పనితీరు, స్టేషన్‌లోని వివిధ రికార్డు గదులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం స్టేషన్‌లోని పలు రికార్డులను తనీఖీ చేయడంతో పాటు, స్టేషన్ పనీతీరుతో పాటు, స్టేషన్ పరిధిలో ఏలాంటి నేరాలు జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, రోజు ప్రమాదాల సంఖ్య, పోలీస్ స్టేషన్ పరిధి, స్టేషన్ సిబ్బంది మొదల్కెన వివరాలను ఇన్స్‌స్పెక్టర్ సంతోష్‌ను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీసుల పట్ల ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా నిజాయితీ పనిచేయాలని, ఫిర్యాదులుపై వేగంగా స్పందించాలని, ముఖ్యంగా పోలీస్ స్టేషన్ పరిధిలో వరంగల్ భూపాలపట్నం ప్రధాన రోడ్డు మార్గం వుండటం ద్వారా ఈ మార్గంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని, నేరాల నియంత్రణలో నిరంతరం అప్రమత్తంగా వుండాలని పోలీస్ కమిషనర్ సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్ కుమార్, ఏసిపి సతీష్‌బాబు పాల్గోన్నారు.

**కంఠాత్మకూర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించిన సీపీ..**

అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కంఠాత్మకూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనీఖీ చేస్తారు. అలాగే అనుమతులు వున్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనీఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్ట్ సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనీఖీ తీరును సిపి ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు.



## దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ నూతన పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారిగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ దామెర పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించడంతో పాటు పోలీస్ స్టేషన్ సంబంధించిన రికార్డులను, పోలీస్ కమిషనర్ పరిశీలించడం, స్టేషన్ నందు విధులు సిబ్బంది వివరాలతో పాటు, పోలీస్ స్టేషన్ పరిధిలో అధికంగా ఎలాంటి నేరాలకు సంబంధించి కేసులు నమోదవుతాయని, ఎలాంటి గోడవలు అధికంగా జరుగుతాయి, ఎంత మంది రౌడీ షీటర్లు వున్నారు, వారిని ఎలా వారిని తనీఖీ చేసారు, అలాగే స్టేషన్ అధికారి రోజువారి వివరాలను పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ నెలకోసారి తప్పనిసరిగా స్టేషన్ అధికారి తప్పని సరిగా రౌడీ షీటర్లతో పాటు అనుమానిత వ్యక్తుల ఇండ్లను సందర్శించి వారి స్థితిగతులపై చుట్టు ప్రక్కల వారిని ద్వారా అరా తీయాలని, మత్తు పదార్థాలు, సైబర్ నేరాలపై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యారుదలపై తక్షణమే స్పందించి బాధితులకు న్యాయం చేయాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారికి సూచించారు. పోలీస్ కమిషనర్ వెంట ఈస్ట్‌జోన్ డిసిపి అంకిత్‌కుమార్, ఏఎస్పీ ప్రస్తుతం దామెర స్టేషన్ ఎస్.హెచ్.ఓ ఏ.ఏస్పీ మనన్‌భట్, పరకాల ఏసిపి సతీష్‌బాబు వున్నారు.

## కటాక్షపూర్‌లో పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించిన సీపీ



**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

అక్రమ ఇసుక రవాణాను కట్టడి చేసేందుకు ఆత్మకూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కటాక్ష పూర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన పోలీస్ చెక్ పోస్టును వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ డిసిపి అంకిత్‌కుమార్‌తో కలిసి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్టులో విధులు సిబ్బంది వివారాలను అడిగి తెలుసుకోవడంతో పాటు, రోజు మొత్తం మీద ఎన్ని వాహనాలు తనీఖీ చేస్తారు. అలాగే అనుమతులు వున్న ఇసుక వాహనాలను ఏవిధంగా తనీఖీలు నిర్వహిస్తారని చెక్‌పోస్ట్ సిబ్బంది పోలీస్ కమిషనర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం చెక్‌పోస్టు సిబ్బంది తనీఖీ తీరును సీపీ ఎదుట ప్రత్యక్షంగా ప్రదర్శించారు.

## నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్స్ ఆందజేత

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

టిపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ ముస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో 49 వ డివిజన్లో నిరుపేద ముస్లింలకు రంజాన్ కిట్స్ ఆందజేశారు. పవిత్ర రంజాన్ మాసంను పురస్కరించుకొని టిపీసీసీ సోషల్ మీడియా కార్యదర్శి మొహమ్మద్ మూస్తాక్ నేహాల్ ఆధ్వర్యంలో హన్మకొండ 49వ డివిజన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మానస రాంప్రసాద్, సీనియర్ నాయకులు రాజ మల్లా రెడ్డి నిరుపేద ముస్లిం సోదరులకు రంజాన్ కిట్లను అందచేశారు. ఈ సందర్భంగా ముందస్తుగా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.



## కెఎంసి వైద్య అధికారులు పేద ప్రజల ప్రాణాలతో చెలగాటం

**వైద్యాధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి**

**బి.ఎస్.పి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్ను అనిల్ కుమార్**

**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కేఎంసి ఆస్పత్రిలో ఆపరేషన్ థియేటర్ లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇది హాస్పటల్ లోనే ఆటో గ్లవింగ్ స్టెరిలేషణ్ చేయాలి కానీ కె ఎం సి హాస్పిటల్ లో ఆటో గ్లావింగ్ స్టెరిలేషన్ మిషన్ గత నెల రోజుల నుండి పనిచేయడం లేదు. ఈ నెల రోజుల నుండి కేఎంసి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇవి 108 లో కే ఎమ్ సి నుండి ఎంజిఎంకు తీసుకువచ్చి ఎంజీఎం ఆపరేషన్ థియేటర్లో ఆటో గ్లావింగ్ స్టెరిలేషణ్ చేసి ఇక్కడ నుండి అక్కడికి తీసుకెళ్తున్నారు ఇది గత నెల రోజుల నుండి జరుగుతుంది 108 లో రోగాలతో ఉండే పేషెంట్స్ తో పాటు ఆపరేషన్ బిన్స్ తీసుకెళ్తున్నారు ఒక ఆపరేషన్ థియేటర్లో ఉండే బిన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ ఇంకో ఆసుపత్రికి తీసుకెళ్లకూడదు ఒకవేళ తీసుకెళ్లిన ఆపరేషన్ చేసుకునే వ్యక్తులు ఇన్ఫెక్షన్తో చనిపోయే ప్రమాదం ఉంది కె ఎం సి ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో రోగులకు గుండె ఆపరేషన్లు కిడ్నీ ఆపరేషన్ చిన్నపిల్లలకు ఆపరేషన్స్ ఇలా ప్రతి ఒక్క ఆపరేషన్ చేస్తున్నారు ఇలాంటి వస్తువులను వేరే ఆసుపత్రికి తీసుకెళ్లి ఆపరేషన్ చేస్తున్నారు ఇలా ఆపరేషన్లు చేసే రూల్ అధికారులకు ఉందా తెలిసి కూడా డాక్టర్ల కు పట్టింపు లేదా కె ఎం సి ఆర్ ఎం ఓ మరియు ఎం జి మ్ సూపర్డెంట్ వీళ్లకు తెలవదా ఆపరేషన్ థియేటర్లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ తో పేద ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న అధికారులు ఒక ఆపరేషన్ థియేటర్ లో ఉండే బీన్స్ సర్జికల్ ఇన్స్ట్రుమెంట్స్ వేరే ఆసుపత్రిలో ఆపరేషన్ కు ఎలా వాడుతారు ఆపరేషన్ చేపించుకునే పేదవాళ్ల ప్రాణాల తో చెలగాటం ఆడుకునే అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలి.



## ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న అల్వాల కార్తీక్, సౌరం రాహుల్ వర్ధన్ లు



**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

జాతీయ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఢిల్లీ పార్లమెంట్ ముట్టడిలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అల్వాల కార్తీక్, హన్మకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి సౌరం రాహుల్ వర్ధన్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా అల్వాల కార్తీక్ మాట్లాడుతూ బిజెపి పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగ నోటిఫికేషన్లు విడుదల చేసి దేశవ్యాప్తంగా నిరుద్యోగం లేకుండా చేస్తా అని హామీ ఇచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ యువకులకు అన్యాయం చేశాడంటూ తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి ఆదేశానుసారంగా ముట్టడి ప్రోగ్రాంలో పాల్గొనడం, యువజన కాంగ్రెస్ తరపున నరేంద్ర మోడీ గారికి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడితే సహించేది లేదంటూ హెచ్చరికలు జారీ చేయడం జరిగింది వెంటనే ఉద్యోగం నోటిఫికేషన్ విడుదల చేసి యువత యువకులకు ఉన్నతమైన భవిష్యత్తును కల్పించాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 14 ఏళ్లుగా పెండింగ్‌లోనే ఘట్కేసర్ ఫ్లై ఓవర్.. ఎట్టకేలకు నిధులు మంజూరు

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



గత 14 సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న ఘట్కేసర్ ఫ్లై ఓవర్ పనులు ఇకపై శరవేగంగా ముందుకు సాగనున్నాయి. అయితే, మేడ్చల్ నియోజకవర్గ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి మంగళవారం ఉదయం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా 14 ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఘట్‌కేసర్ ఫ్లైఓవర్ పనులను ప్రారంభించాలని డిప్యూటీ సీఎంకు మాజీ మంత్రి మల్లారెడ్డి వినతిపత్రం సమర్పించారు. అయితే, మల్లారెడ్డి వినతిపై వెంటనే స్పందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పనులు ప్రారంభించేందుకు రూ.50 లక్షల నిధులు మంజూరు చేశారు. దీంతో మేడ్చల్ నియోజకవర్గ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# నిశ్శబ్ద ఉద్యమాలు.. నిలువెత్తు పోరాటాలు

మొదటి పేజీ తరువాయి

అన్నారు.తెలంగాణ ఉద్యమంలో ప్రాణ త్యాగాలు చేసుకున్నది 28 మంది మాదిగ విద్యార్థి నాయకులు ఉన్నారన్న సంగతిని ఎవరు మర్చిపోవద్దన్నారు.. ఎమ్మార్పీఎస్ ఉద్యమం కోసం సుమారుగా తొమ్మిది మంది ఆత్మ బలిదానాలు కాబడ్డారన్నారు.వికలాంగుల ఉద్యమాన్ని కొనసాగించింది మందకృష్ణ మాదిగ కాదా అంటూ సూటిగా అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం వికలాంగుల పట్ల తీవ్రమైన వ్యతిరేకతను ప్రదర్శిస్తూ వికలాంగుల సంక్షేమం ఏర్పాటు చేయకుండా మోసగిస్తుండడం నిజం కాదా అంటూ అడిగారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ పోరాటం ఉమ్మడి రాష్ట్రం మొదలుకొని స్వతంత్ర రాష్ట్రం వరకు ఎన్నో జాతీయలకు మరెన్నో వర్గీయులకు మేలు మేలు చేకూర్చేలా చేసిందో పసిగట్టాలన్నారు.దేశ చరిత్రలో లిఖించబడిన అక్షరాలతో గుర్తుండిపోయే విధంగా ఉద్యమాలు కొనసాగించిన మాదిగ వీరుల పోరాట త్యాగాలకు రవ్వంత న్యాయం జరగడం లేదన్నారు.నమ్మితే ప్రాణం ఇవ్వడమే తప్ప మోసం చేయడం మాదిగ జాతి చరిత్రలో లేదన్నారు. బహుజనుల అస్తిత్వం కోసం పోరాడింది పద్మశ్రీ మందకృష్ణ మాదిగనే అంటూ గర్వంగా చెప్పారు.ఎస్సీ మాదిగల రిజర్వేషన్లలో రావలసిన వాటాను కుదించడం పట్ల యావత్ మాదిగ జాతి తీవ్ర మనోవేదనకు గురైనప్పటికిని ప్రభుత్వ నిర్ణయానికే కట్టుబడి విశ్వాసం ప్రకటించాము తప్ప పళ్ళెత్తు వ్యతిరేకతను ప్రదర్శించలేదన్నారు.గత ప్రభుత్వం ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని తీవ్రస్థాయిలో అణిచివేసి నిర్బంధపు కేసులను,అక్రమ కేసులను కట్టి జైల్లో పడవేసిన సంఘటనలను మర్చిపోలేమన్నారు.నేటి ప్రభుత్వం అందరి ముందు నమ్మిస్తూ 11 శాతానికి రావలసిన రిజర్వేషన్ల హక్కులను 9 శాతానికి కుదించి చేతులెత్తేయడమే కాకుండా అవహేళనగా మాట్లాడడం లోలోపల అణిచివేస్తూ నిజాయితీని ప్రదర్శిస్తున్నామంటూ ప్రచారం చేసుకోవడంలో ఎవరి గొప్పదనం దాగుందో ఆత్మపరీక్ష చేసుకోవాలన్నారు.రాబోయే కాలంలో ఉద్యమాలకు తావిస్తుంది ఎవరంటూ ప్రశ్నించారు.రాష్ట్రంలో జరుగుతున్న సంక్షోభానికి కారకులు ఎవరు అంటూ అడిగారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న స్వేచ్ఛను అమర్యాదగా, అగౌరవపూర్వకంగా వాడుకుంటున్నది ఇతర జాతీయూలైతే ఆత్మ రక్షణ కోసం అట్టడుగు వర్గాలకు చెందిన మాదిగలు బహుజనుల రక్షణ కోసం అలుపెరుగని పోరాటాలు చేసి ప్రాణ త్యాగాలు చేశారన్నారు. పోరాడింది మేము ఫలితాలు అనుభవిస్తున్నది వేరే వాళ్ళ ఐనప్పటికీ ఏమాత్రం దిగులు చెందకుండా ఏమాత్రం బాధపడకుండా ఉద్యమ స్ఫూర్తిని గౌరవిస్తూ అండగా నిలుస్తున్నామే తప్ప ఎదురుదాడికి దిగడంలేదన్నారు. ఆత్మగౌరవంపై దెబ్బ కొడుతున్న ప్రస్తుత ప్రభుత్వానికి.... అణగారిన వర్గాలను అత్యంత హీనంగా అణిచివేసిన గత ప్రభుత్వానికి పెద్ద తేడా ఏం లేదన్నారు. ఎస్సీ వర్గీకరణను ఇచ్చినట్లే ఇచ్చి లోలోపల తీవ్రమైన నష్టం చేస్తూ రాజకీయాల్లో రావలసిన పదవుల వాటాలకు ఇప్పటివరకు దిక్కుదివానా లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల పదోన్నతులలో రావాల్సిన రిజర్వేషన్ల పదోన్నతులకు తీవ్రమైన అన్యాయం చేస్తున్నరన్నారు. వర్గీకరణ పూర్తయినప్పటికీ రిజర్వేషన్లను అమలు పరచకపోవడం ఎంతటి మోసమో కాంగ్రెస్ ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. అసెంబ్లీ సాక్షిగా మీడియా సాక్షిగా బహిరంగ సభల సాక్షిగా ప్రజాసంఘాల సాక్షిగా ప్రభుత్వ పెద్దలు ప్రజలకు ఇచ్చిన మాటను,మాదిగ వర్గీయులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోలేకపోతున్నారన్నారు.న్యాయపరమైన సమస్యలను ప్రశ్నించినందున అణిచివేయడమే మీ ధర్మం అయితే రానున్న కాలంలో ఉద్యమ తీవ్రతను ప్రభుత్వం తట్టుకోగలదో చూడాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఏ పోలీస్ స్టేషన్లో చూసిన మాదిగ సామాజిక వర్గీయులను అత్యంత హీనంగా అవమాన పరుస్తూ ప్రత్యక్షంగానో పరోక్షంగానో అక్రమ కేసులు నిర్వహిస్తూ అణచివేస్తున్నారు. ముఖ్యంగా మాల సామాజిక వర్గానికి చెందిన శాసనసభ్యులు,మంత్రుల నియోజకవగాల్లోనైతే మాదిగల ఉనికే లేకుండా అణచివేస్తున్నారన్నారు. ప్రభుత్వం తప్పో నాయకుల తప్పో తెలియదు గాని నిశ్శబ్దంగా అణచివేయబడుతున్నది మాత్రం మాదిగలేనని స్పష్టంగా వెల్లడవుతుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుండడం నాయకులకు నచ్చడం లేదన్నారు. కానరాని కోరికలు కోరిందేమీ లేదుగానీ నిజాయితీగా రావాల్సిన హక్కుల కోసం అడుగుతున్నప్పుడు మాత్రం నాయకులంతా తీవ్రమైన ఆగ్రహానికి గురవుతూ ఉద్యమకారులను ఎక్కడికి అక్కడే నిర్బంధిస్తూ కఠోరంగా అణిచివేస్తున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరో నిశ్శబ్ద ఉద్యమం మొదలవుతూ నిలువెత్తు పోరాటాలకు దారి తీసే విధంగా మంత్రులు నాయకులు ప్రభుత్వ పెద్దలు ప్రవర్తిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. అన్న మాటలు నిలబెట్టుకోవడంలో ఎంత గౌరవం దాగి ఉంటుందో ఇచ్చిన మాటను విడమార్చడం ఒకరకంగా చెప్పాలంటే ఆత్మగౌరవాన్ని చంపుకోవడమేనన్నారు. నిజాయితీ కలిగిన హక్కులను నెరవేర్చడంలో అండగా నిలుస్తారా ప్రశ్నిస్తున్న,పోరాడుతున్న ఉద్యమకారులను నిరంతరంగా అణిచివేస్తారా ప్రభుత్వ పెద్దలే తేల్చుకోవాలి అన్నారు.

# మల్లన్న ఆలయంలో ఏం జరుగుతుంది

**విధులకు హాజరు కాకుండా ధర్నాకు దిగిన సిబ్బంది**
**అయ్యగార్లు,పర్మినెంట్,టెంపరివేరి సిబ్బంది 30 నిమిషాల పాటు ధర్నా**
**ఎస్పై రావడంతో శాంతించిన మల్లన్న ఆలయ సిబ్బంది**



**ఐనవోలు: (జై భీమ్ న్యూస్)**

ఐనవోలు శ్రీ మల్లికార్జున స్వామి దేవస్థానంలో అసలు ఏం జరుగుతుందని ప్రజలు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.విధులకు హాజరు కాకుండా ధర్నాకు సిబ్బంది దిగారు.సిబ్బందిపై భక్తులపై నానా బూతులు తిడుతూ భౌతిక దాడులకు పాల్పడుతూ అర్చక,సిబ్బంది విధులకు ఆటంకాలు కలిగిస్తూ, దేవాలయ ప్రతిష్టకు భంగం కలిగిస్తూ, భక్తుల మనోభావాలు దెబ్బతినే విధంగా ప్రవర్తిస్తున్న కొబ్బరి ముక్కలు సేకరించుకొను టెండర్ దారు గుండెబోయిన లావణ్య భర్త యాదగిరి గ్రామం మండలం ఐనవోలుపై పోలీసులు తగు చర్యలు తీసుకొనుటకు దేవాలయ అర్చకులు,సిబ్బంది, పిర్యాదు దారులు దేవాలయ ముందు గేటు వద్ద రాస్త రోకో చేశారు.దేవాలయము నందు భక్తులపై దాడులు చేస్తున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకుని ఆమెను రిమాండ్ చేయవలసిందిగా డిమాండ్ చేశారు.దేవాలయ ఆవరణలో దుకాణదారులపై నానా బూతులు తిడుతూ గొడవలు తిరుపడుతున్న గుండెబోయిన లావణ్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.దేవాలయ ఆవరణంలోని కొబ్బరి ముక్కలు సేకరించుకుని హక్కు లైసెన్స్ వెంటనే రద్దు పరచుటకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ఆర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# తెలంగాణ క్యాబినెట్ విస్తరణకు గ్రీన్ సిగ్నల్

**మంత్రి పదవిపై పలువురి ఆశావహుల ఆశలు**

మొదటి పేజీ తరువాయి

చర్చ జరిగిందని మహేశ్ కుమార్ గౌడ్ తెలిపారు. మార్పు నినాదంతో కాంగ్రెస్ అధికార పగ్గాలు చేపట్టి ఏడాదిన్నరయింది. అదిగో ఇదిగో అంటూ కేబినెట్ విస్తరణ ఆశవహులను ఊరిస్తూనే ఉంది. ప్రస్తుతం సీఎం సహా 12 మంత్రులు వున్నారు. లెక్క ప్రకారం కేబినెట్‌లో మరో ఆరుగురికి చోటు వుంటుంది. రెండు పెండింగ్‌లో పెట్టాలనే నిర్ణయం జరిగినట్టు చర్చజరుగుతోంది.ఆ లెక్కన మంత్రి పదవి దక్కనున్న ఆ నలుగురు ఎవరన్నది ఆసక్తికరంగా మారిందిప్పుడు. సామాజిక సమీకరణాల ప్రకారం ఎస్టీ లంబాడకోటాలో తనకు మంత్రి పదవి ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే బాలూనాయక్ తన ఆవాజ్ విన్పించడం సహా సీనియర్ నేత జానారెడ్డి అండదండలతో గట్టిగా ప్రయత్నాలు చేశారనేది టాక్.. అల్రెడీ నల్లగొండ జిల్లా నుంచి కేబినెట్‌లో రెడ్డి సామాజిక వర్గం నుంచి ఇద్దరు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఫిర్‌బీ తనకు చాన్స్ పక్కా అనే ధీమాతో ఉన్నారు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి. మరోవైపు వివేక్ వెంకటస్వామి, పెద్దల సభ నుంచి అద్దంకి దయాకర్, విజయశాంతికి అవకాశం వుండొచ్చనే ప్రచారం తెరపైకి రానే వచ్చింది. ప్రొఫెసర్ కోదండరామ్ పేరు కూడా పరిశీలనలో ఉందనే ప్రచారం జరిగింది. ఇక మంత్రి పదవి లేకపోవడం వల్లే రంగారెడ్డి జిల్లాకు అన్యాయం జరుగుతుందంటూ తనకు కేబినెట్‌లో చోటివ్వాలని చెప్పకనే చెప్పారు ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి .తనకు చాన్స్ ఇవ్వకపోతే రాజీనామా చేస్తానంటూ అలకాస్త్రం కూడా ప్రయోగించారు.. ఇక మైనార్టీ కోటా నుంచి కూడా కాంపిటేషన్ ఎక్కువగానే ఉంది. లైన్‌లో అలా ఎందరో ఆశవహులు ఉన్నారు. మరి వారిలో కేబినెట్ బెర్త్ చేజిక్కించుకునే ఆ నలుగురు ఎవరు? ఉగాది తెలంగాణ కేబినెట్ విస్తరణ ఖాయమనే సంకేతాలయితే వచ్చేశాయి. మరోవైపు ఏప్రిల్ 8,9న గుజరాత్‌లో జరిగే ఏఐసీసీ సమావేశాల కోసం రణదీప్ సూర్జేవాల నేతృత్వంలో 15 మందితో కమిటీ నియమించారు. అందులో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు చోటు దక్కింది. మరి ఉగాది వేళ మంత్రిగిరికి సంబంధించి తీపి కబురు ఎవరికి? టఫ్ కాంపిటేషన్ నేపథ్యంలో రాజపూజ్యం-అవమానాలు..అసంతృప్తులు ఏ రేంజ్‌లో ఉంటాయోననే దానిపై కాంగ్రెస్ పార్టీలో చర్చ మొదలైంది.

# పోలీసుశాఖతో పెట్టుకోవద్దు

**కేటీఆర్‌ను హెచ్చరించిన రాజాసింగ్**

**హైదరాబాద్,మార్చి25(జై భీమ్ న్యూస్) :**

ఏ పార్టీ అధికారంలో ఉంటే వారు చెప్పిన విధంగానే పోలీసులు వింటారని, పోలీసు శాఖతో పెట్టుకోవద్దని మాజీ మంత్రి కేటీఆర్‌ను ఎమ్మెల్యే రాజాసింగ్ హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి కేటీఆర్ ఆదేశంతో ఎంపీగా ఉన్న రేవంత్ రెడ్డిని అరెస్ట్ చేశారని గుర్తుచేశారు. ఏకంగా రేవంత్ రెడ్డి బెడ్‌రూమ్‌లోకి చొచ్చుకెళ్లి మరీ పోలీసులు ఆయనను అరెస్ట్ చేసి జైలుకు పంపారని అన్నారు. అయితే ఇప్పుడు రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత కూడా.. ఆ సమయంలో తనను అరెస్ట్ చేసిన వారిని ఏమీ చేయలేదని తెలిపారు. కానీ 'మేము అధికారంలోకి వచ్చాక రిటైరైన పోలీసుల మీద కూడా చర్యలు తీసుకుంటాం' అని ఇప్పుడు కేటీఆర్ అంటున్నారని ఎవరు అధికారంలో ఉంటే వాళ్లు చెప్పిన విధంగా పోలీసులు లీగల్‌గానే పనిచేస్తారని... ఆ విషయం మర్చిపోయారా కేటీఆర్ అని ప్రశ్నించారు. బీజేపీ కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి పోలీసులు జైలుకు పంపిస్తున్నారని... బీజేపీ కార్యకర్తలపై లాఠీచార్జ్‌కు చూశారన్నారు. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు కూడా పంపించారని రాజా సింగ్ గుర్తుచేశారు. అయితే ఇందులో షాకింగ్ విషయం ఏంటంటే.. తనపై పీడీ యాక్ట్ పెట్టి జైలుకు పంపించే సమయంలో సొంత పార్టీ నేతలు, కొంతమంది బీజేపీ అధికారులు.. పోలీసులకు మద్దతుగా నిలిచారన్నారు. ఈ విషయాన్ని ఓ పోలీస్ అధికారే స్వయంగా తనతో చెప్పారన్నారు. అయితే తెలంగాణలో బీజేపీ అధికారంలోకి వచ్చాక.. తనను అరెస్ట్ చేసిన పోలీసు అధికారులను, బీజేపీ అధికారులను ఏం చేయాలని ప్రశ్నించారు.

**పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో ఐటి బిల్లు**
**సెలెక్ట్ కమిటీ ముందుకు నివేదిక**
**ప్రసాదాలపై జిఎస్టీ ఎత్తివేత**
**ఆర్థికమంత్రి నిర్మలాసీతారామన్ వెల్లడి**

**న్యూఢిల్లీ,మార్చి25(జై భీమ్ న్యూస్):**

కొత్త ఆదాయపు పన్ను బిల్లును పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో చర్చకు చేపట్టనున్నట్లు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం ప్రకటించారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025పై చర్చలకు నిర్మలా సీతారామన్ సమాధానంఇస్తూ, ఫిబ్రవరి 13న సభలో ప్రవేశపెట్టిన కొత్త ఆదాయపు పన్ను బిల్లును ప్రస్తుతం సెలెక్ట్ కమిటీ పరిశీలిస్తోందని తెలియజేశారు. సెలెక్ట్ కమిటీ- తన నివేదికను పార్లమెంట్ తదుపరి సమావేశాల మొదటి రోజు సమర్పించవలసి ఉంది. 'మేము దానిని వర్షాకాల సమావేశాల్లో చేపడతామని మంత్రి తెలిపారు. పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాధారణంగా జూలైలో మొదలై ఆగస్టు వరకు సాగుతుంటాయి. కొత్త ఆదాయపు పన్ను బిల్లు ఆమోదం పొందిన తరువాత డిజిటల్ రికార్డును కూడా మదింపునకు పరిగణనలోకి తీసుకోనున్నట్లు- సీతారామన్ చెప్పారు. 1961 చట్టంలో డిజిటల్ ప్రస్తావన లేనందున అది తరచు వివాదాస్పదం అవుతోందని, జనం కోర్టును ఆశ్రయించి, పాస్‌కోడ్‌ను పంచుకోకుండా రక్షణ కోరుతున్నారని ఆమె తెలిపాను. 'అందువల్ల డిజిటల్ ఒక వివాదంగా మారుతోంది. ఇప్పుడు ఉన్న ఆ లోటును కొత్త ఆదాయపు పన్ను బిల్లులో భర్తీ చేస్తున్నాం. బిల్లు సెలెక్ట్ కమిటీ- ముందు ఉందని ఆమె చెప్పారు. తనిఖీ, స్వాధీనం కేసుల్లో ఆన్‌లైన్ ట్రేడింగ్, పెట్టుబడి ఖతాలు సహా వర్చువల్ డిజిటల్ స్పేస్, కంప్యూటర్ సిస్టమ్‌ల అందుబాటు- కోడ్‌ను అధిగమించే అధికారాలను పన్ను అధికారులకు కొత్త బిల్లు దత్తం చేస్తుంది. 1961 ఆదాయపు పన్ను చట్టం పరిమాణంలో సగం ఉన్న సరళీకృత ఆదాయపు పన్ను బిల్లు దావా అవకాశాన్ని, కొత్త అన్వయాన్ని కనిష్ఠ స్థాయికి చేర్చడం ద్వారా పన్నును కచ్చితత్వం చేస్తుందని ఆదాయపు పన్ను శాఖ ఇంతకు ముందు తెలియజేసింది. తయారీ రంగానికి ఊతం ఇచ్చేందుకు, ఎగుమతులను ప్రోత్సహించేందుకు, సామాన్యులకు ఉపశమనం కలిగించేందుకే కస్టమ్స్ సుంకాలను హేతుబద్ధీకరిస్తామని నిర్మలాసీతారామన్ వివరించారు. వస్తు, సేవల పన్ను నుంచి ప్రసాదాన్ని మినహాయిస్తున్నట్లు మంత్రి నిర్మలా సీతారామన్ వెల్లడించారు. ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో విక్రయించే ప్రసాదాలకు ఎలాంటి జీఎస్టీ వర్తించబోదని స్పష్టం చేశారు. ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ లేదా డిజిటల్ పన్ను ను కూడా రద్దు చేయనున్నట్లు ప్రకటించారు. అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితుల్లో అస్థిర పరిస్థితులను తొలగించే క్రమంలో ఈ నిర్ణయం తీసుకున్నట్లు- తెలిపారు. లోక్‌సభలో ఆర్థిక బిల్లు 2025 కి ప్రతిపాదించిన 59 సవరణల్లో ఇదీ ఉంది. ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై ప్రతీకార సుంకాలను విధిస్తామని అమెరికా బెదిరిస్తున్న నేపథ్యంలో.. గూగుల్, మెటా, ఎక్స్ వంటి సంస్థలకు అనుకూలంగా ఉండేలా ఆన్‌లైన్ ప్రకటనలపై ఈక్వలైజేషన్ లెవీ తొలగించాలనే ప్రతిపాదన తీసుకొచ్చినట్లు నిపుణులు భావిస్తున్నారు. అనంతరం ఈ ఆర్థిక బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది.

# పోలీసు విచారణకు రీతుచౌదరి గైర్హాజరు

**కోర్టును ఆశ్రయించిన విష్ణుప్రియ**

**హైదరాబాద్,మార్చి25(జై భీమ్ న్యూస్):**

బెట్టింగ్ యాప్స్‌పై విచారణ కొనసాగుతుంది.ఈక్రమంలో బెట్టింగ్ యాప్స్ వ్యవహారానికి సంబంధించి తమ ఎదుట విచారణకు రావాలంటూ రీతూ చౌదరి, విష్ణుప్రియకు ఇప్పటికే పోలీసులు నోటీసులు ఇచ్చారు. గత గురువారం ఇద్దర్నీ కూడా పోలీసులు విచారించి స్టేట్‌మెంట్‌ను రికార్డు చేశారు. అలాగే మరోసారి విచారణకు రావాలని ఇద్దరికి సమాచారం ఇచ్చారు. మంగళవారం ఉదయం 11 గంటలకు పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు హాజరుకావాలంటూ చెప్పగా... ఇప్పటి వరకు విష్ణుప్రియ, రీతూ చౌదరి విచారణకు రాలేదు. ఓవైపు విచారణకు రావాలని పోలీసులు నోటీసులు ఇచ్చినప్పటికీ యాంకర్ విష్ణుప్రియ మాత్రం హైకోర్టులో పిటిషన్ వేశారు. తనపై మియాపూర్ పోలీస్‌స్టేషన్‌తో పాటు పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో బెట్టింగ్ వ్యవహారానికి సంబంధించి రెండు ఎఫ్ఐఆర్‌లు నమోదు అయ్యాయని, ఈ రెండింటినీ క్వాష్ చేయాలంటూ హైకోర్టులో యాంకర్ పిటిషన్ వేశారు. మంగళవారం మధ్యాహ్నం తర్వాత విష్ణుప్రియ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగే అవకాశం ఉంది. ఈ క్రమంలో కోర్టు ఆదేశాల మేరకు విష్ణుప్రియ విషయంలో ముందుకు వెళ్లాలని పోలీసులు భావిస్తున్నట్లు తెలుస్తోంది. అలాగే యూట్యూబర్ రీతూ చౌదరిని కూడా విచారణకు రావాల్సిందిగా పంజాగుట్ట పోలీసులు స్పష్టం చేయగా.. ఇప్పటి వరకు కూడా ఆమె విచారణకు రాలేదు. గతంలో విచారణకు రావాలని నోటీసులు ఇచ్చినప్పుడు కూడా రీతూ చౌదరి మూడు గంటలకు హాజరయ్యారు. మంగళవారం ఉదయం 11 గంటలకు విచారణకు రావాలని చెప్పినప్పటికీ రీతౌ చౌదరి గైర్హాజరయ్యారు. ఈ క్రమంలో ఆమెకు మరోసారి నోటీసులు ఇచ్చి విచారణకు పిలిచే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# ఘనంగా కరెంట్ లైన్ మెన్ దినోత్సవం

**ఎండనకా వానానకా ప్రజల వెలుతురుకై పాటుపడే వ్యక్తి విద్యుత్ లైన్మెన్**
**డిఈ మల్లికార్జున్, ఏడీఈ చంద్రమౌళి**




**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరెంట్ లైన్మెన్ దినోత్సవ సందర్భంగా శంభునిపేట సబ్ డివిజన్ కార్యాలయంలో డిఈ మల్లికార్జున్, ఏడీఈ చంద్రమౌళి ఆధ్వర్యంలో సబ్ డివిజన్ లోని శంభునిపేట, కరీమాబాద్, మామునూర్ సెక్షన్ల విద్యుత్ సిబ్బందికి విద్యుత్ భద్రత నియమాలపై, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించుట గురించి, వినియోగదారులకు అంతరాయం లేని నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని ఇబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రాబోయే వేసవికాలంలో విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని, వేసవికి ముందే లైన్లు, ట్రాన్స్ఫార్మర్లు అన్ని నిర్వహణ చేసుకొని రాబోవు వేసవిలో వినియోగదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అందరికీ భద్రతా పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు సిబ్బందికి అందరికి లైన్ మెన్ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మెరుగైన పనితీరు కనబరిచిన సిబ్బందిని పూలబొకె శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా సిబ్బంది అందరికీ స్వీట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈలు రవి, సంపత్, సురేందర్, సబ్ డివిజన్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ ప్రభుత్వ పెద్దలు మా ప్రాణాలకు రక్షణ లేదా..

**ప్రాణాలు పోతున్న సంబంధిత పట్టించుకోరా...?**
**జాతీయ రహదారి వెడల్పు చేయాలని హసన్ పర్తిలో అర్ధనగ్న ప్రదర్శన..**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

రోడ్డు ప్రమాదంలో మా ప్రాణాలు పోతుంటే ప్రభుత్వం పట్టించుకోదని నిరసిస్తూ హసన్ పర్తి గ్రామంలోని జాతీయ రహదారిపై వినూత్న రీతిలో నిరసన కార్యక్రమం చేపట్టారు. మంగళవారం హసన్ పర్తి జాతీయ రహదారిపై ప్రాణాలు పోతే పట్టించుకోరా ప్రశ్నిస్తూ ఫ్లెక్సీతో గ్రామానికి చెందిన యువజన సంఘం ఆధ్వర్యంలో అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యువజన సంఘ నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్, మేకల హరి కుమార్ మాట్లాడుతూ... గత కొంతకాలంగా జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదాలు వల్ల అనేకమంది జనాలు మృత్యువాత పడ్డారని, దీంతో అనేక కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. వరుస రోడ్డు ప్రమాదాలతో ప్రజల ప్రాణాలు కోల్పోతున్న స్థానిక వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు మాత్రం పట్టించుకోవడంలేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అనేక సార్లు రోడ్డు వెడల్పు విషయమై అధికారులకు, ఎమ్మెల్యేలకు వినతిపత్రం ఇచ్చిన పట్టింపు కరువైందన్నారు. గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ లో కలిసి 10 సంవత్సరాలు దాటిన ఎర్రగట్టు గుట్ట నుండి ఎల్లాపూర్ వరకు రోడ్డు వెడల్పు వేసి డివైడర్ను ఏర్పాటు చేయలేదన్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు ఎన్ హెచ్ అధికారులు ప్రభుత్వం స్పందించి జాతీయ రహదారి వెడల్పు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న రోజుల్లో ఉద్యమం ఉదృతం చేస్తామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో దాడి రాజు యాదవ్ దికొండ బిక్షపతి, ఎస్టి సుధాకర్, నలిగేటి సాంబయ్య, నల్ల కిరణ్, పెద్దమ్మ శ్రీనివాస్, పెద్దమ్మ సుమంత్ వేల్పుల సాయి,పెద్దమ్మ క్రాంతి, శ్రీకాంత్ పెద్ద ఎత్తున యువకులు పాల్గొన్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# బంగారం, వెండి రానున్న కాలంలో ఏది మంచి పెట్టుబడి..




బంగారంతో సమానంగా వెండి ధర కూడా భారీగా పెరుగుతుంది. ముఖ్యంగా ఇన్వెస్టర్లకు వెండి భారీ లాభాలను అందించింది. వెండి ధర ఈ ఏడాది ప్రారంభం నుంచి భారీగా పెరిగింది. ముఖ్యంగా వెండిలో పెట్టుబడి పెట్టిన వారికి భారీగా రిటర్న్స్ లభించాయి. ప్రధానంగా వెండి ధర రిటైల్ మార్కెట్లో ఒక కేజీ లక్ష రూపాయలు దాటింది. ఈ నేపథ్యంలో అసలు బంగారం, వెండి ఎందులో పెట్టుబడి పెట్టాలి. బంగారం, వెండి రెండూ దీర్ఘకాలిక పెట్టుబడి పోర్ట్‌ఫోలియోలో భాగం కావచ్చు. అయితే, 5, 10, 15 సంవత్సరాల వ్యవధిలో ఏది మంచి రాబడిని ఇస్తుందనేది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది. గత డేటా, మార్కెట్ ట్రెండ్‌లు, గోల్డ్-సిల్వర్ రేషియో, రిస్క్ స్థాయిలను పరిశీలిస్తే ఈ నిర్ణయం స్పష్టమవుతుంది. మార్చి 24, 2025 నాటికి, బంగారం ధర ఔన్స్‌కు 3,030 (భారత్‌లో 10 గ్రాములకు రూ.88,500), వెండి ఔన్స్‌కు 33 (భారత్‌లో కిలోకు రూ.1 లక్ష). గత ఏడాది బంగారం 40% పెరిగితే, వెండి 34% పెరిగింది. రెండూ ఆకట్టుకునే రాబడిని ఇచ్చాయి, కానీ వెండి కొంత వెనుకబడింది. 5 సంవత్సరాలు (2020-2025): 2020 నుంచి 2025 వరకు బంగారం ధర 10 గ్రాములకు రూ.48,000 నుంచి రూ.88,500కి పెరిగింది, అంటే సుమారు 84% రాబడి (సంవత్సరానికి 13% సీఏజీఆర్). వెండి ధర కిలోకు రూ.50,000 నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 100% రాబడి (సంవత్సరానికి 15% సీఏజీఆర్). ఈ వ్యవధిలో వెండి బంగారం కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది. 10 సంవత్సరాలు (2015-2025): 2015లో బంగారం ధర రూ.26,400 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 235% రాబడి (సంవత్సరానికి 12% సీఏజీఆర్). వెండి రూ.35,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 185% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). ఈ వ్యవధిలో బంగారం వెండి కంటే మెరుగ్గా రాబడి ఇచ్చింది. 15 సంవత్సరాలు (2010-2025): 2010లో బంగారం ధర రూ.18,500 (10 గ్రాములు), 2025లో రూ.88,500, అంటే 378% రాబడి (సంవత్సరానికి 11% సీఏజీఆర్). వెండి రూ.27,000 (కిలో) నుంచి రూ.1 లక్షకు పెరిగింది, అంటే 270% రాబడి (సంవత్సరానికి 9% సీఏజీఆర్). ఈ వ్యవధిలో కూడా బంగారం వెండి కంటే మెరుగైన రాబడిని ఇచ్చింది.

## సెన్సెక్స్ 1078 పాయింట్ల వృద్ధి




దేశీయ స్టాక్ మార్కెట్లు కొనుగోళ్ల మద్దతుతో ఆరో రోజూ పరుగులు పెట్టాయి. సోమవారం సెషన్‌లో బ్యాంకింగ్ షేర్ల మద్దతుతో మార్కెట్లు భారీ లాభాలను ఆర్జించాయి. బిఎస్ఇ సెన్సెక్స్ 1078.87 పాయింట్లు లేదా 1.40 శాతం పెరిగి 77,984.38కి చేరింది. ఇంట్రాడేలో 1200 పాయింట్ల మేర లాభపడి 78,107 గరిష్ట స్థాయిని తాకింది. చాలా రోజుల తర్వాత 78 వేల పాయింట్ల మార్క్‌ను తాకడం విశేషం. ఎన్ఎస్ఇ నిఫ్టీ 307.95 పాయింట్లు లేదా 1.32 శాతం రాణించి 23,658.35 వద్ద ముగిసింది. ఎఫ్ఐఐల కొనుగోళ్లు, చాలా నెలలుగా పతనమైన షేర్లు తక్కువ ధర వద్ద ఆకర్షణీయంగా ఉండటంతో కొనుగోళ్లకు మద్దతు లభించింది. సెన్సెక్స్ 30లో 24 సూచీలు లాభాల్లో ముగిశాయి. బిఎస్ఇలోని లిస్టెడ్ కంపెనీల మార్కెట్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్ల మేర పెరిగి రూ.418 లక్షల కోట్లకు చేరింది. మిడ్‌క్యాప్, స్మాల్‌క్యాప్ సూచీలు సైతం ఒక శాతం మేర పెరిగాయి. సెన్సెక్స్ 30 సూచీలో ఎన్‌టిపిసి, కోటక్ మహీంద్రా, ఎస్‌బిఐ, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు అధికంగా లాభపడిన వాటిలో టాప్‌లో ఉన్నాయి. మరోవైపు టైటాన్, ఇండస్ ఇండ్ బ్యాంక్, జొమాటో, మహీంద్రా అండ్ మహీంద్రా, భారతీ ఎయిర్‌టెల్ షేర్లు అధిక నష్టాలను చవి చూశాయి.

## బీమాపై 5 శాతం జిఎస్‌టి..!




ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై భారంగా ఉన్న 18 శాతం జిఎస్‌టిని తగ్గించే అవకాశం ఉందని తెలుస్తోంది. బీమాపై అధిక పన్ను రేటు ఈ రంగానికి ప్రతికూలంగా ఉండటంతో పాటుగా పాలసీదారులపై తీవ్ర భారం పడుతోంది. దీన్ని తగ్గించాలని ఎప్పటి నుంచో డిమాండ్ ఉంది. దీనిపై ఎట్టకేలకు అడుగు ముందుకు పడుతోన్నట్లు సమాచారం. త్వరలో జరగబోయే జిఎస్‌టి కౌన్సిల్ సమావేశంలో బీమాపై జిఎస్‌టిని 5 శాతానికి తగ్గించనున్నట్లు సంబంధిత వర్గాల సమాచారం. జీవిత, ఆరోగ్య బీమా ప్రీమియంలను జిఎస్‌టి నుంచి పూర్తిగా మినహాయించడానికి తాము అనుకూలంగా లేమని.. అయితే పన్ను రేట్లు తగ్గించాలని భావిస్తున్నామని జిఎస్‌టి కౌన్సిల్ మంత్రుల బృందంలోని ఓ సభ్యుడు పేర్కొన్నారు. మెజారిటీ సభ్యులు దీనికి అనుకూలంగా ఉన్నారన్నారు. మరోవైపు బీమా సంస్థలు సైతం జిఎస్‌టి పూర్తి రద్దును వ్యతిరేకిస్తున్నాయని.. ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్‌ను పొందడానికి అవకాశం లేకుండా పోతుందని ఆందోళన వ్యక్తం చేస్తోన్నాయి. ఏప్రిల్ నెలాఖరులో గానీ, మే నెలలో గానీ జరగనున్న తదుపరి జిఎస్‌టి కౌన్సిల్ భేటీలో బీమాపై పన్ను రేట్ల తగ్గింపునపై స్పష్టత రానుందని సమాచారం.

## ఎంఎస్ఎంఇల టర్నోవర్ పరిమితి రెట్టింపు

సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు (ఎంఎస్ఎంఇ)ల పెట్టుబడులు, టర్నోవర్‌ల పరిమితుల్లో మార్పులు చేస్తూ కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేసింది. దీంతో నూతన విధానం ఏప్రిల్ 1 నుంచి అమల్లోకి రానుంది. ఈ కొత్త విధానంతో సూక్ష్మ సంస్థల పెట్టుబడుల పరిమితిని రూ.1 కోటి నుంచి రూ.2.5 కోట్లకు పెరిగింది. వీటి టర్నోవర్‌ను కూడా రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్లకు చేర్చింది. చిన్న సంస్థల పెట్టుబడులను రూ.10 కోట్ల నుంచి రూ.25 కోట్లకు పెంచింది. వీటి టర్నోవర్‌ను రూ.50 కోట్ల నుంచి రెట్టింపు చేసి రూ.100 కోట్లకు చేర్చింది. రూ.25 కోట్ల నుంచి రూ.125 కోట్ల వరకు పెట్టుబడులను కలిగిన వాటిని మధ్యతరహా పరిశ్రమలుగా గుర్తింపు. వీటి టర్నోవర్‌ను రెట్టింపు చేసి రూ.500 కోట్లకు పెంచింది. ఇటీవలి కేంద్ర బడ్జెట్ ప్రసంగంలో ఆర్థిక శాఖ నిర్మలా సీతారామన్ ఎంఎస్ఎంఇల పెట్టుబడులు, టర్నోవర్‌ల పరిమితుల్లో మార్పులు తెస్తున్నామని చెప్పారు. పెట్టుబడుల పరిమితిని 2.5 రెట్లు, టర్నోవర్ రెట్టింపు చేయనున్నట్లు ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఈ నేపథ్యంలోనే కేంద్రం ఎంఎస్ఎంఇలకు సంబంధించి నూతన విధానానికి ఆమోదం తెలిపింది.



## మీకు ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉన్నాయా?

ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ ఆన్‌లైన్ లావాదేవీలనే ఎక్కువగా జరుపుతున్నారు. అయితే చాలా మందికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉండటం సర్వసాధారణం అయిపోయింది. కొందరికి ఒకటికంటే ఎక్కువ బ్యాంకు అకౌంట్లు ఉంటాయి. కానీ కొన్ని సందర్భాల్లో మిమ్మల్ని చిక్కుల్లో చిక్కునేలా చేస్తాయి. ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు కలిగి ఉంటే అధిక జరిమానాలు విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది . రిజర్వ్ బ్యాంక్ బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను జారీ చేసినందున బ్యాంకు ఖాతాలకు సంబంధించి ఈ కొత్త మార్పు జరిగింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కాలానుగుణంగా డబ్బు లావాదేవీలు, బ్యాంకు ఖాతాలకు సంబంధించి కొత్త నియమాలను అమలు చేస్తోంది. అందుకే ఇప్పుడు కొత్త బ్యాంకింగ్ నియమాలను ప్రవేశపెట్టింది. బ్యాంకు ఖాతాల ద్వారా నకిలీ డబ్బు లావాదేవీలు, మోసాలు జరుగుతున్న నేపథ్యంలో ఆర్‌బిఐ ఈ కొత్త నిబంధనలను తీసుకువచ్చింది. ఒక వ్యక్తికి ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలు ఉండి, ఆ ఖాతాలో ఏవైనా మోసపూరిత లావాదేవీలు జరిగినట్లు తేలితే, అధిక జరిమానా విధించనున్నట్లు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ప్రకటించింది. బహుళ నకిలీ లావాదేవీలు జరిగితే, రూ. 10,000 వరకు జరిమానా విధించబడుతుందని, ఒకటి కంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలను నిర్వహిస్తూ అక్రమ లావాదేవీలు జరిగినట్లయితే చర్యలు తప్పవని ఆర్బీఐ హెచ్చరించింది. జరిమానా విధించబడిన వ్యక్తి జరిమానా చెల్లించడంలో విఫలమైతే బ్యాంకులు చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు కూడా ఆర్‌బిఐ అనుమతి ఇచ్చింది. కొత్త నిబంధనల ప్రకారం.. ఒక వ్యక్తికి ఎక్కువ బ్యాంకుల్లో రెండు లేదా ఎక్కువ ఖాతాల్లో ఏదైనా అనుమానంగా లావాదేవీలు జరిగితే జరిమానా చెల్లించాల్సి ఉంటుందని గుర్తించుకోండి. ఇలాంటి సమస్యలు రాకుండా ఉండాలని ఖాతాను సరిగ్గా నిర్వహించడం తప్పనిసరి.







## ఆన్‌లైన్ షాపింగ్ చేసేవారికి గుడ్‌న్యూస్..

ఈ-కామర్స్ దిగ్గజం అమెజాన్ ఇండియా నుండి కొనుగోలు చేసేవారికి ఉపశమనం లభించనుంది. ఎందుకంటే అమెజాన్ 1 కోటి 20 లక్షలకు పైగా ఉత్పత్తులపై రిఫెరల్ ఫీజులను తొలగించబోతోంది. దీని తరువాత ఈ ఉత్పత్తుల ధరను అమెజాన్‌లో తగ్గించవచ్చు. అయితే రూ. 300 కంటే తక్కువ ధర ఉన్న ఉత్పత్తుల నుండి మాత్రమే రిఫెరల్ రుసుము తీసివేయనున్నట్లు తెలుస్తోంది. అమెజాన్ ఈ కొత్త మార్పును ఏప్రిల్ 7 నుండి అమలు చేయబోతోంది. అమెజాన్ ఇప్పటివరకు చేసిన అతిపెద్ద రుసుము తగ్గింపు ఇదేనని, ఇది అమెజాన్ ప్లాట్‌ఫామ్‌లో వస్తువులను విక్రయించే చిన్న వ్యాపారులకు సహాయపడుతుందని కంపెనీ చెబుతోంది. ఈ రుసుము మినహాయింపు బట్టలు, బూట్లు, ఆభరణాలు, కిరాణా, గృహాలంకరణ, బొమ్మలు, వంటగది ఉత్పత్తులతో సహా 135 కంటే ఎక్కువ ఉత్పత్తి వర్గాలపై వర్తిస్తుంది. ప్రస్తుతానికి అమెజాన్ విక్రేతలు ఈ వస్తువుల ప్రతి అమ్మకంపై కంపెనీకి కమీషన్ చెల్లించాల్సి ఉంటుంది. ఇది 2% నుండి 16% వరకు ఉంటుంది. దీనితో పాటు ఈజీ షిప్, సెల్లర్ ఫ్లెక్స్ వంటి మార్గాలను ఉపయోగించే విక్రేతలకు అమెజాన్ ఇండియా జాతీయ షిప్పింగ్ రేట్లను కూడా తగ్గించింది. ఇప్పుడు ఈ రేటు రూ.77 నుండి రూ.65కి తగ్గుతుంది. 1 కిలో కంటే తక్కువ బరువున్న వస్తువులపై నిర్వహణ రుసుము కూడా రూ.17 తగ్గుతుంది. ఒక విక్రేత ఒకేసారి బహుళ ఉత్పత్తులను రవాణా చేస్తే, రెండవ యూనిట్ అమ్మకపు రుసుము 90% వరకు ఆదా అవుతుంది. అమెజాన్ ఇండియాపై నియంత్రణా పరిశీలన తీవ్రతరం అవుతున్న సమయంలో ఈ రుసుము తగ్గింపు వచ్చింది. ఆగస్టు 2024లో, అమెజాన్, ఫ్లిప్‌కార్ట్ తమ ప్లాట్‌ఫామ్‌లలో ఎంపిక చేసిన విక్రేతలకు అనుకూలంగా వ్యవహరించడం ద్వారా పోటీ చట్టాలను ఉల్లంఘించాయని కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా కనుగొంది. 2020లో ప్రారంభమైన దర్యాప్తులో రెండు కంపెనీలు తమ మార్కెట్ స్థలాలను కొంతమంది పెద్ద అమ్మకందారులకు ప్రయోజనం చేకూర్చే విధంగా, అదే సమయంలో చిన్న అమ్మకందారులకు హాని కలిగించే విధంగా రూపొందించాయని కూడా తేలింది. ప్రస్తుతం అమెజాన్ ఇండియాలో దేశవ్యాప్తంగా వస్తువులను విక్రయించే 16 లక్షలకు పైగా విక్రేతలు ఉన్నారు.

# జదీ దెబ్బకు యూ టర్న్ తీసుకున్న రాయుడు




అంబటి రాయుడు మరోసారి తన మాట మార్చి వార్తల్లో నిలిచాడు. మొదట =జదీను విమర్శించిన రాయుడు, తాజాగా వారిపై ప్రశంసల వర్షం కురిపించి అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ఈ మార్పుపై =జదీ ఫ్యాన్స్ తీవ్రంగా స్పందిస్తూ, అతన్ని ట్రోల్ చేస్తున్నారు. రాయుడు దీనిపై తనదైన శైలిలో సమాధానమిచ్చినా, అభిమానులు మాత్రం అతని మాటలను నమ్మలేకపోతున్నారు. టీమిండియా మాజీ క్రికెటర్, తెలుగు తేజం అంబటి రాయుడు మరోసారి తన మాట మార్చి వార్తల్లో నిలిచాడు. క్రికెట్ కెరీర్‌లో ఎన్నో అనిశ్చిత నిర్ణయాలు తీసుకున్న రాయుడు, రాజకీయ జీవితంలో కూడా అదే విధంగా కొనసాగాడు. ఇప్పుడు కామెంటేటర్, క్రికెట్ విశ్లేషకుడిగా కూడా తన మాటలతో మార్పులు చేస్తూ అభిమానులను ఆశ్చర్యపరిచాడు. ×ూా 2025 సీజన్ ప్రారంభానికి ముందు రాయుడు, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) పై తీవ్ర విమర్శలు చేశారు. ఓ తెలుగు పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో, "ఈ ఏడాది =జదీ టైటిల్ గెలవద్దని కోరుకుంటున్నాను" అంటూ జోకులు పేల్చాడు. ఈ వ్యాఖ్యలు =జదీ అభిమానులకు కోపాన్ని తెప్పించాయి. ×ూా 2025 సీజన్‌లో బెంగళూరు జట్టు శుభారంభం చేయగానే, రాయుడిపై విరుచుకుపడ్డారు. సోషల్ మీడియా వేదికగా అతనిని ట్రోల్ చేస్తూ, "=జదీ విజయం రాయుడికి చెంపదెబ్బ" అంటూ కామెంట్లు చేశారు. అయితే, ఈ విమర్శల కారణంగా రాయుడు పూర్తిగా తన మాట మార్చేశారు. తాజాగా జుూాచీ క్రిక్‌ఇన్ఫో షోలో, =జదీమాజీ ఆటగాడు వరుణ్ ఆరోన్‌తో కలిసి మాట్లాడిన రాయుడు, =జదీపై ప్రశంసల వర్షం కురిపించాడు. "ఈ సారి =జదీ బలంగా ఉంది. టైటిల్ గెలిచే టీమ్‌లా కనిపిస్తోంది" అని అభిప్రాయ పడ్డాడు. గతంలో విమర్శించిన రాయుడు ఇప్పుడు =జదీపై పొగడ్తల జల్లు కురిపించడం ఆశ్చర్యానికి గురిచేసింది. "ఈ సారి =జదీ చాలా పటిష్టంగా ఉంది. టైటిల్ గెలిచే టీమ్‌లా కనిపిస్తోంది వరుణ్.. ఇలా ఎందుకు చెబుతున్నానంటే.. అతను =జదీ డైహార్డ్ ఫ్యాన్!" అని రాయుడు నవ్వుతూ చెప్పాడు. ఇది విన్న వరుణ్ ఆరోన్ నవ్వును ఆపుకోలేకపోయాడు. "ధన్యవాదాలు.. రాయుడు చెప్పిన మాటలు ఆశ్చర్యానికి గురి చేశాయి. ఈ రోజు అతను పూర్తిగా =జదీ మనిషిలా మారిపోయాడు" అని వరుణ్ అన్నారు. ఈ యూ-టర్న్‌పై రాయుడిని అభిమానులు ఆగ్రహంగా చూస్తున్నారు. కొద్ది రోజుల కిందటే =జదీ గురించి నెగటివ్‌గా మాట్లాడిన రాయుడు, ఇప్పుడు పొగడ్తలు కురిపించడంతో అభిమానులు అతని మాటల్ని నమ్మలేకపోతున్నారు. రాయుడు దీనిపై స్పందిస్తూ, "నేను ప్రతీసారి =జదీ సామర్థ్యం గురించి మాట్లాడుతాను. కానీ కొంతమంది నిజాన్ని జీర్ణించుకోలేరు" అంటూ సెటైర్లు వేశారు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. "మాట మార్చడం రాయుడికి అలవాటే", "ఒకసారి విమర్శలు, మరొకసారి పొగడ్తలు.. ఏది నిజం?" అంటూ అభిమానులు కామెంట్లు పెడుతున్నారు. =జదీ ఫ్యాన్స్ నుంచి విపరీతమైన స్పందన రావడంతో రాయుడు మళ్లీ ఏదైనా వివరణ ఇస్తాడా? లేక ఎప్పటిలాగే తన స్టేట్‌మెంట్‌ను మర్చిపోతాడా? అనే ఉత్కంఠ కొనసాగుతోంది.

# జోరు తగ్గని సన్‌రైజర్స్



ఐపిఎల్ సీజన్18 తొలి మ్యాచ్‌లోనూ సన్‌రైజర్స్ హైదరాబాద్ బ్యాటర్లు విధ్వంసం సృష్టించారు. కిందటి సీజన్ మాదిరిగానే ఈసారి కూడా పరుగుల వరద పారించారు. ఉప్పల్‌లోని రాజీవ్‌గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రికార్డు స్థాయిలో 286 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్లు అభిషేక్ శర్మ, ట్రావిస్ హెడ్‌లు జట్టుకు కళ్లు చెదిరే ఆరంభాన్ని అందించారు. అభిషేక్ 11 బంతుల్లోనే 24 పరుగులు చేశాడు. ఇక ట్రావిస్ 31 బంతుల్లోనే 67 పరుగులు చేసి ప్రత్యర్థి బౌలర్లను ముప్పుతిప్పలు పెట్టాడు. కిందటి సీజన్‌లో కూడా వీరు విధ్వంసక బ్యాటింగ్‌తో పెను ప్రకంపనలు సృష్టించారు. తాజా సీజన్ తొలి మ్యాచ్‌లోనే చెలరేగి ఆడి ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు హెచ్చరిక జారీ చేశారు. రానున్న మ్యాచుల్లో వీరిని కట్టడి చేయడం ప్రత్యర్థి జట్ల బౌలర్లకు కష్టమేనని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. మరోవైపు టీమిండియా యువ సంచలంన ఇషాన్ కిషన్ సన్‌రైజర్స్ హైదరాబాద్ తరపున ఆడిన తొలి మ్యాచ్‌లోనే విధ్వంసక సెంచరీతో అలరించాడు. గతంలో ముంబై తరఫున ఆడిన ఇషాన్‌ను సన్‌రైజర్స్ యాజమాన్యం భారీ మొత్తం చెల్లించి సొంతం చేసుకుంది. మెగా వేలం పాటలో ఏకంగా రూ.15.50 కోట్లను వెచ్చించి ఇషాన్‌ను దక్కించుకుంది. సన్‌రైజర్స్ యాజమాన్యం తీసుకున్న నిర్ణయం సరైందేనని ఇషాన్ తొలి మ్యాచ్‌లోనే నిరూపించాడు. అరంగేట్రం పోరులోనే విధ్వంసక సెంచరీతో చెలరేగి పోయాడు. ఈ ఇన్నింగ్స్‌తో తాను ఎంత ప్రమాదకర బ్యాట్‌మన్ అనేది ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు చాటాడు. అతన్ని కట్టడి చేసేందుకు రాజస్థాన్ బౌలర్లు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. తొలి బంతి నుంచే ఇషాన్ తన మార్క్ బ్యాటింగ్‌తో ఆకట్టుకున్నాడు. వరుస ఫోర్లు, సిక్సర్లతో కనువిందు చేశాడు. రానున్న మ్యాచుల్లో కూడా ఇషాన్ ఇలాగే చెలరేగితే హైదరాబాద్‌కు ఎదురే ఉండదు. ఇక క్లాసెన్, నితీశ్ రెడ్డిలు కూడా దూకుడైన బ్యాటింగ్‌తో అలరించారు. కిందటి సీజన్‌లో ఈ ఇద్దరు అద్భుత బ్యాటింగ్‌తో జట్టుకు అండగా నిలిచారు. ఈసారి కూడా తొలి మ్యాచ్‌లోనే సత్తా చాటారు. ఇంతకుముందు అభిషేక్, హెడ్, క్లాసెన్, నితీశ్‌ల రూపంలో విధ్వంసక బ్యాటర్లు ఉండగా తాజాగా వీరి సరసన ఇషాన్ కిషన్ చేరాడు. ప్రస్తుతం ఐపిఎల్‌లో ఆడుతున్న ఏ జట్లులోనూ ఇంత మంది విధ్వంసక బ్యాటర్లు లేరు. దీంతో రానున్న మ్యాచుల్లో సన్‌రైజర్స్ బ్యాటర్లను ఆపడం ప్రత్యర్థి టీమ్ బౌలర్లకు చాలా కష్టమనే చెప్పాలి.

# అశుతోష్ విధ్వంసం..

నరాలు తెగే ఉత్కంఠత మధ్య సాగిన మ్యాచ్‌లో ఆతిథ్య ఢిల్లీ క్యాపిటల్స్ ఒక వికెట్ తేడాతో లక్నో సూపర్ జెయింట్స్‌పై చిరస్మరణీయ విజయం సాధించింది. సోమవారం విశాఖ వేదికగా సాగిన మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన లక్నో 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 209 పరుగుల భారీ స్కోరును సాధించింది. ఓపెనర్ మిఛెల్ మార్ష్ 36 బంతుల్లోనే ఆరు ఫోర్లు, మరో 6 సిక్సర్లతో 72 పరుగులు చేశాడు. వన్‌డౌన్‌లో వచ్చిన నికోలస్ పూరన్ 30 బంతుల్లోనే ఏడు భారీ సిక్సర్లు, మరో ఆరు బౌండరీలతో 75 పరుగులు సాధించాడు. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఢిల్లీ 19.3 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి విజయాన్ని అందుకుంది. అశుతోష్ శర్మ చిరస్మరణీయ బ్యాటింగ్‌తో ఢిల్లీకి సంచలన విజయం సాధించి పెట్టాడు. విధ్వంసక ఇన్నింగ్స్ ఆడిన అశుతోష్ 31 బంతుల్లోనే ఐదు సిక్సర్లు, 5 ఫోర్లతో 66 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. విప్రజ్ నిగమ్ 15 బంతుల్లోనే (39), స్టబ్స్ (34), డుప్లెసిస్ (29)లు కూడా అద్భుత బ్యాటింగ్‌తో జట్టు విజయంలో తమవంతు పాత్ర పోషించారు. ఒక దశలో 65 పరుగులకే ఐదు వికెట్లు కోల్పోయిన ఢిల్లీ ఇంత భారీ స్కోరును ఛేదించడం చిరస్మరణీయమనే చెప్పాలి.



# హర్మన్, స్మృతి, దీప్తిలకు టాప్ గ్రేడ్

మహిళా క్రికెటర్లకు బీసీసీఐ వార్షిక కాంట్రాక్టులను ప్రకటించింది. గత ఏడాది నుంచి నిలకడగా రాణిస్తున్న యువ క్రీడాకారిణులను ప్రోత్సహించేలా ఈసారి వాళ్లకు తగు ప్రాధాన్యమిచ్చింది. హైదరాబాదీ క్రికెటర్ అరుంధతి రెడ్డి గ్రేడ్-సిలో కాంట్రాక్టు దక్కింది. ఇక గ్రేడ్-ఎలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, వైస్ కెప్టెన్ స్మృతి మంధానాతోపాటు ఆల్‌రౌండర్ దీప్తి శర్మ చోటు దక్కించుకున్నారు. బిసిసిఐ సోమవారం ప్రకటించిన మూడు గ్రేడ్‌లలో కలిపి మొత్తం 16 క్రీడాకారిణులకు చోటు దక్కింది. 2024-25కు గానూ పలువురు యంగ్‌స్టర్స్‌కు గ్రేడ్ సీ కాంట్రాక్టు ఇచ్చింది బీసీసీఐ . మహిళల ప్రీమియర్ లీగ్ మూడో సీజన్‌లో ఎమర్జింగ్ ప్లేయర్ అవార్డు గెలుపొందిన యువకెరటం అమన్‌జోత్ కౌర్, టీ20ల్లో పునరాగమనం చేయడంతో పాటు వన్డేల్లోనూ అరంగేట్రం చేసిన హైదరాబాదీ క్రికెటర్ అరుంధతి రెడ్డి, కాంట్రాక్టు సాధించారు. 2024 ఏడాదిలో గ్రేడ్-బిలో ఉన్న రాజేశ్వరి గైక్వాడ్‌కు చోటు దక్కక పోగా.. కొత్తగా ఉమా ఛెత్రి, అరుంధతి రెడ్డి, టిటాస్ సద్ధుతోపాటు శ్రేయాంక పాటిల్ బిసిసిఐ సెంట్రల్ కాంట్రాక్ట్‌లో చోటు దక్కించుకున్నారు. అయితే.. ఈమధ్యే వన్డేల్లో సెంచరీతో మెరిసిన హర్లీన్ డియోల్‌కు మాత్రం చుక్కెదురైంది. ఆమెతో పాటు మేఘనా సింగ్, దేవికా వైద్య, అంజలీ సర్వానీలకు కూడా కాంట్రాక్టు దక్కలేదు. వార్షిక కాంట్రాక్టు 2024 అక్టోబర్ 1 నుంచి 2025 సెప్టెంబర్ 30వరకు వర్తిస్తుంది. ఇక గ్రేడ్-ఎ ఆటగాళ్లకు రూ.50 లక్షలు, గ్రేడ్-బి ఆటగాళ్లకు రూ.30 లక్షలు, గ్రేడ్-సి ఆటగాళ్లకు రూ. 10 లక్షలు చొప్పున బిసిసిఐ అందజేయనుంది.




# బంగ్లా క్రికెటర్ తమీమ్‌కు గుండెపోటు..



ఢాకా: బంగ్లాదేశ్ మాజీ కెప్టెన్ తమీమ్ ఇక్బాల్ తీవ్ర గుండెపోటుతో ఆసుపత్రిలో చేరాడు. తమీమ్ పరిస్థితి విషమంగానే ఉందని డాక్టర్లు తెలిపారు. దాంతో, అతడి ఆరోగ్య పరిస్థితిపై కుటుంబసభ్యులు, బంగ్లా అభిమానులు ఆందోళనకు గురవుతున్నారు. ఈ నేపథ్యంలో బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు(బిసిబి) ఓ ప్రకటన విడుదల చేసింది. ప్రస్తుతం తమీమ్ లైఫ్ సపోర్టింగ్ మీద ఉన్నాడని, డాక్టర్లు నిరంతరం పర్యవేక్షిస్తున్నారని బిసిబి తెలిపింది. ఢాకా ప్రిమియర్ డివిజన్ క్రికెట్ లీగ్ మ్యాచ్ సందర్భంగా తమీమ్ ఛాతిలో నొప్పితో ఉన్నట్టుండి మైదానంలోనే కుప్పకూలిపోయాడు. గత ఏడాది జూలైలో ఇంటర్నేషనల్ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన తమీమ్.. అప్పటి ప్రధాని షేక్ హసీనా చొరవతో యూటర్న్ తీసుకున్నాడు. స్టార్ ఆల్‌రౌండర్ షకీబుల్ హసన్‌తో వివాదం కారణంగా అతడు తిరిగి జట్టుతో కలిసేందుకు విముఖత చూపించాడు. ఈ క్రమంలోనే చాంపియన్స్ ట్రోఫీలోనూ ఆడేందుకు నిరాకరించిన తమీమ్.. టీ20 లీగ్స్‌పై దృష్టి సారించాడు.

# CSKతో మ్యాచ్‌లో భువనేశ్వర్ కుమార్ ఆడతాడా?

భువనేశ్వర్ కుమార్ తన గాయాన్ని అధిగమించి =జదీ తరపున మళ్లీ బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యాడు. మార్చి 28న జుూఖతో జరగనున్న మ్యాచ్‌కు భువీ అందుబాటులో ఉండే అవకాశం ఉంది. అతని రీ-ఎంట్రీ =జదీ బౌలింగ్ విభాగానికి బలాన్ని ఇస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు. భువీ గెలుస్తాడా లేక జుూఖ బ్యాటర్లు అతనిపై ఆధిపత్యం ప్రదర్శిస్తారా అన్న ఉత్కంఠ అభిమానులను ఉత్కంఠలో ఉంచుతోంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (=జదీ) అనుభవజ్ఞుడైన పేసర్ భువనేశ్వర్ కుమార్ తిరిగి బరిలోకి దిగేందుకు సిద్ధంగా ఉన్నాడు. మార్చి 28న చెన్నైలోని హీూ చిదంబరం స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్ (జుూఖ)తో జరగనున్న మ్యాచ్‌లో భువి ఆడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. స్వల్ప గాయంతో ×ూా 2025 మొదటి మ్యాచ్‌కు దూరమైన ఈ సీనియర్ బౌలర్, ఇప్పుడు తన ఫ్రాంచైజీ తరపున అరంగేట్రం చేయడానికి రెడీ అవుతున్నట్లు సమాచారం. మార్చి 24న =జదీ అధికారిక సోషల్ మీడియా ద్వారా భువనేశ్వర్ పునరాగమనం గురించి బలమైన సంకేతం ఇచ్చింది. ఫ్రాంచైజీ తన బౌలర్ల చిత్రాన్ని పోస్ట్ చేసి, "భువి ఎప్పటికన్నా త్వరగా, ధైర్యంగా తిరిగి చర్యలోకి దిగుతాడు!" అంటూ క్యాప్షన్ జోడించింది. భువి ×ూా లో అపార అనుభవం కలిగిన పేసర్. ఇప్పటివరకు 176 మ్యాచ్‌లు ఆడి, 7.56 ఎకానమీ రేటుతో 181 వికెట్లు పడగొట్టాడు. అతని రి-ఎంట్రీ =జదీ బౌలింగ్ విభాగానికి గణనీయమైన బలాన్నిస్తుంది. ముఖ్యంగా పవర్‌ప్లే ఓవర్లలో భువి అదిరిపోయే స్వింగ్ బౌలింగ్‌ను అందించగలడు. ఇది జుూఖ వంటి శక్తివంతమైన బ్యాటింగ్ లైనప్‌ను ఎదుర్కొనడానికి =జదీకి అనుకూలంగా మారొచ్చు. భువనేశ్వర్ గైర్హాజరీలో, యువ జమ్మూకాశ్మీర్ పేసర్ రసిఖ్ సలాం ఆడే అవకాశం పొందాడు. అతను కొంచెం రన్స్ లీక్ చేసినప్పటికీ, మూడు ఓవర్లలో 35 పరుగులు ఇచ్చి, 10వ ఓవర్లో సునీల్ నరైన్ కీలకమైన వికెట్‌ను తీసి విలువైన బ్రేక్‌త్రూ అందించాడు. ఇదే సమయంలో, ఆస్ట్రేలియన్ పేసర్ జోష్ హాజిల్‌వుడ్ నాలుగు ఓవర్లలో 2/22 వికెట్లు తీసి తన ప్రతిభను చాటాడు. యష్ దయాల్ మూడు ఓవర్లలో 25 పరుగులు ఇచ్చి స్లాగ్ ఓవర్లలో ఒక వికెట్ తీసుకున్నాడు. ఈ ప్రయత్నాలు కలిసి కోల్‌కతా నైట్ రైడర్స్‌ను 174/8కే పరిమితం చేశాయి. ఈ లక్ష్యాన్ని =జదీ 16.2 ఓవర్లలోనే ఛేదించి సులభ విజయాన్ని సాధించింది. భువనేశ్వర్ తిరిగి రావడం =జదీ బౌలింగ్ దళానికి అదనపు బలాన్ని ఇస్తుంది. పవర్‌ప్లేలో వికెట్లు తీయగల గుణం, అనుభవం, డెత్ ఓవర్లలో క్రమశిక్షణగల బౌలింగ్ చేయగల సామర్థ్యం భువిని విలువైన ఆటగాడిగా నిలబెడతాయి. =జదీ కి ఇది పెద్ద మార్పుగా మారొచ్చు, ముఖ్యంగా జుూఖ వంటి పటిష్టమైన బ్యాటింగ్ లైనప్‌ను ఎదుర్కొనేటప్పుడు.



జై భీమ్ POWER OF PEOPLE

## లూసిఫర్ వెనుక 13 సంవత్సరాల విషాదం



ఈ వారం విడుదల కాబోతున్న ఎల్2 ఎంపురాన్ మొదటి భాగం లూసిఫర్ ని తెలుగు ప్రేక్షకులు ఓటిటిలో భారీగానే చూశారు. చిరంజీవి గాడ్ ఫాదర్ గా రీమేక్ అయినప్పటికీ ఒరిజినల్ ని ఇష్టపడే టాలీవుడ్ ఆడియన్స్ ఎందరో. మలయాళంలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన లూసిఫర్ వెనుక చాలా పెద్ద కథే ఉందండోయ్. ప్రమోషన్ల సందర్భంగా అది బయటికి వచ్చింది. అదేంటో చూద్దాం. 2012లో రాజేష్ పిళ్ళై అనే దర్శకుడు లూసిఫర్ పేరుతో ఒక కథ రాసుకుని మోహన్ లాల్ కి వినిపించారు. రచయిత మురళి గోపితో కలిసి డెవలప్ చేసుకుంటూ వచ్చారు. టైటిల్ రిజిస్టర్ చేసి ప్రాజెక్టుని మీడియా ముందు అనౌన్స్ చేశారు. అప్పటికే కుంచకో బోబన్ తో మోటార్ సైకిల్ డైరీస్ తీస్తున్న రాజేష్ పిళ్ళై అది పూర్తి చేసేందుకు సమయం అవసరం కావడంతో దాంట్లో బిజీ అయిపోయారు. అదయ్యాక కూడా లూసిఫర్ కార్యరూపం దాల్చలేదు. అటుపక్క గోపి మురళి రైటర్ గా వేరే సినిమాలతో బిజీ అయిపోయారు. కట్ చేస్తే 2016లో రాజేష్ పిళ్ళై అనారోగ్యంతో చనిపోయారు. అలా లూసిఫర్ ఆగిపోయింది. కొంత కాలం తర్వాత టైటిల్ మాత్రమే తీసుకుని పూర్తిగా వేరే కథని తయారు చేశారు గోపి మురళి. వినగానే మోహన్ లాల్ కు నచ్చేసింది. పృథ్విరాజ్ సుకుమారన్ దర్శకుడిగా పరిచయం చేద్దామని స్వంత బ్యానర్ మీద నిర్మించేందుకు రెడీ అయ్యారు. స్క్రిప్ట్ పనుల కోసం కోచిలో ఒక ఫ్లాట్ కొన్న పృథ్విరాజ్ వర్క్ మొత్తం అక్కడే చేయించి 2018లో లూసిఫర్ ని సెట్స్ పైకి తీసుకెళ్లారు. తర్వాత ఏడాదికి రిలీజై బ్లాక్ బస్టర్ అందుకుంది. 30 కోట్లతో తీస్తే వంద కోట్లకు పైగా వసూళ్ల వర్షం కురిపించింది.

## రవితేజ మిస్సయ్యింది సన్నీకే కరెక్ట్




సన్నిడియోల్ హీరోగా మైత్రి మూవీ మేకర్స్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ సంయుక్తంగా నిర్మించిన జాట్ వచ్చే నెల ఏప్రిల్ 10 విడుదల కాబోతోంది. ఇవాళ ముంబైలో ట్రైలర్ లాంచ్ చేశారు. గతంలో మాస్ మహారాజా రవితేజతో ప్రాజెక్టు అనౌన్స్ చేశాక దాన్ని క్యాన్సిల్ చేసి అదే టీమ్ తో సన్నీని ఒప్పించారు నిర్మాతలు. బడ్జెట్ పెరిగింది. రాజీ పడకుండా ఖర్చు పెట్టారు. ఆలస్యం లేకుండా షూటింగ్ చకచకా పూర్తి చేసుకుని రిలీజ్ కు రెడీ చేశారు. అంతకు ముందు రవితేజతో డ్రాపయ్యింది ఏ విషయంలో అనేది కాసేపు పక్కనపెడితే మూడు నిమిషాలకు దగ్గరగా ఉన్న ట్రైలర్ చూసిన తర్వాత ఒక విషయం గమనించవచ్చు.జాట్ ఊర మాస్ ఎంటర్ టైనర్. అంటే ఇలాంటివి మనం చాలా చూసేశాం. పేద ప్రజలు ఉండే ఒక మత్స్యకార కాలనీని తన గుప్పిట్లో ఉంచుకుంటాడో దుర్మార్గుడు. ఎవరూ నోరు విప్పరు. ఆఖరికి పోలీసులను ఘోరంగా అవమానించినా ఇది తప్పని చెప్పే ధైర్యం ఎవరికి ఉండవు. అప్పుడొస్తాడో వీరుడు. ఒకడు సారీ చెప్పనందుకే నానా భీభత్సం చేసే ఇతను ఆ ఊళ్ళో అడుగుపెట్టాక అరాచకం మొదలవుతుంది. అదెలాగో చెప్పనక్కర్లేదు. ఘాతక్, ఘాయల్, సలాఖే నాటి వింటేజ్ సన్నీ డియోల్ కనిపించేలా దర్శకుడు గోపీచంద్ మలినేని సగటు ఫ్యాన్స్ కోరుకునే వీర మాస్ ఎలిమెంట్స్ తో జాట్ విజువల్స్ నింపేశాడు. ఫిజిక్స్ ని ఛాలెంజ్ చేసే ఫైట్లు, రోమాలు నిక్కబొడుచుకుని యాక్షన్, రూపంతోనే భయపెట్టే విలన్లు ఇలా అన్ని ఉన్నాయి. ఒకవేళ ఇదే సబ్జెక్టు రవితేజ చేస్తే రొటీన్ ఫీలింగ్ వచ్చేదేమో.

## 'మట్కా' షాక్ తర్వాత ఎట్టకేలకు..



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ కెరీర్ పరంగా కొన్నేళ్లుగా బాగా ట్రబుల్లో ఉన్న సంగతి తెలిసిందే. ఫిదా, తొలి ప్రేమ, ఎఫ్-2 లాంటి పెద్ద హిట్లతో ఒకప్పుడు మంచి ఊపులో కనిపించాడు వరుణ్. కానీ గత కొన్నేళ్లలో గని, గాండీవధారి అర్జున, ఆపరేషన్ వాలెంటైన్, మట్కా లాంటి భారీ డిజాస్టర్లు అతడి కెరీర్‌ను వెనక్కి లాగేశాయి. హ్యాట్రిక్ డిజాస్టర్ల తర్వాత తన ఆశలన్నీ గత ఏడాది 'మట్కా' మీదే నిలిచాయి. కానీ చిత్రం ముందు సినిమాలను మించి డిజాస్టర్ అయింది. దాదాపు 40 కోట్ల బడ్జెట్ పెడితే.. థియేటర్ల నుంచి ఐదు శాతం కూడా వెనక్కి రాలేదు. వచ్చిన ఆదాయం థియేటర్ల మెయింటైనెన్స్ ఖర్చులకే సరిపోవడంతో 'మట్కా' జీరో షేర్ మూవీగా గుర్తింపు తెచ్చుకుంది. నిర్మాత గట్టి దెబ్బ తిన్నాడు. ఈ స్థితి నుంచి వరుణ్ కెరీర్ ఎలా ముందుకు వెళ్తుందా అని అందరూ సందేహించారు. ఐతే వరుణ్‌కు అండగా యువి క్రియేషన్స్ లాంటి పెద్ద సంస్థ నిలబడింది. తమ బేనర్‌కు 'ఎక్స్‌ప్రెస్ రాజా' లాంటి హిట్ మూవీ అందించిన మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ హీరోగా చెప్పుకోదగ్గ బడ్జెట్లోనే ఈ సంస్థ సినిమా తీయబోతోంది. ఈ రోజే ఈ సినిమా ప్రారంభోత్సవం జరుపుకుంది. ఈ చిత్రానికి ఆల్రెడీ 'కొరియన్ కనకరాజు' అనే టైటిల్ కూడా ఖాయం చేశారు. ఇది హార్రర్ కామెడీ జానర్లో తెరకెక్కనుందట. వరుణ్ సరసన 'అశోకవనంలో అర్జున కళ్యాణం' భామ రితిక నాయక్ నటించనుంది. పేరుకు తగ్గట్లే ఈ సినిమాలో కొరియా కీలకంగా కాబోతోంది. హీరోకు ఆ దేశానికి ఉన్న కనెక్షన్ ఏంటన్నది స్పెషల్. ఆ దేశంలోనే చాలా వరకు చిత్రీకరణ కూడా జరపబోతున్నారు.



## పూజా హెగ్డేని ట్రోల్ చేస్తున్న వాళ్లెవరు

సోషల్ మీడియాలో ట్రోలింగ్ సర్వ సాధారణం. దీనికి ఎవరూ మినహాయింపుగా నిలవడం లేదు. కొందరు పోటీ వల్ల అక్కసుతో, మరికొందరు అదో రకమైన పైశాచిక ఆనందంతో ఇలా రకరకాల కారణాల వల్ల ఆన్ లైన్ ని ఒక చెత్తబుట్టగా మార్చేశారు. ఏదో ఒక రూపంలో అందరూ బాధితులే. ఒక డిజాస్టర్ వస్తే చిరంజీవిని సైతం లెక్క చేయని బ్యాచ్ ఇది. మంచు విష్ణు తన కుటుంబం మీద జరుగుతున్న నెట్ దాడికి మినీ యుద్ధమే చేయాల్సి వచ్చింది. స్టార్ హీరోలు పెద్దగా పట్టించుకోరు కానీ గ్రౌండ్ లెవెల్ లో అభిమానులు చేసుకునే ట్రోలింగ్ వార్ మహా దారుణంగా ఉంటుందనేది వాస్తవం.దీని బారిన పడిన హీరోయిన్లు ఎందరో. పూజా హెగ్డే కూడా ఈ లిస్టులో ఉంది. ఇటీవలే ఒక ఇంటర్వ్యూలో దీని గురించి స్పందించింది. తనను ట్రోల్ చేస్తున్న పేజెస్ గురించి కనుక్కోమని తన టీమ్ కు చెబితే అప్పుడు షాకింగ్ విషయాలు కొన్ని తెలిశాయట. వెనుక నుండి కొందరు డబ్బులిచ్చి మరీ ట్రోలింగ్ చేయిస్తున్న సంగతి బయట పడింది. అంతే కాదు ఒకవేళ వాటిని ఆపాలంటే ఎంత మొత్తం ఖర్చవుతుందో ముందే చెప్పేస్తున్నారు. అంటే చేయడానికి ఒక రేటు, చేసింది ఆపేయడానికి ఒక రేటు. ఈ వ్యాపారమేదో బాగుంది కదూ. అలాని హీరో హీరోయిన్లు ఉత్తి పుణ్యానికి డబ్బులు ఇచ్చుకుంటూ పోలేరు కదా. ఈ సమస్య పూజాతో మొదలైంది కాదు, ఇకపై ఆగేది కూడా కాదు. ట్విట్టర్, ఇన్స్ టాలో దొంగ ఐడిలతో చాటుగా చేసే ఇలాంటి ట్రోలింగ్ దందాలు వేలల్లో కాదు లక్షల్లో ఉంటున్నాయి. ప్యాన్ ఇండియా సినిమాలు రిలీజ్ టైంలో ఇవి పతాక స్థాయికి చేరుకున్న సందర్భాలు ఎన్నో.

## విచారణకు యాంకర్ శ్యామల హాజరు



బెట్టింగ్ యాప్‌ల ప్రమోషన్ కేసులో ప్రముఖ యాంకర్, వైసీపీ అధికార ప్రతినిధి శ్యామల పంజాగుట్ట పోలీసుల ఎదుట సోమవారం విచారణకు హాజరయ్యారు. ఇప్పటికే ఇదే కేసులో విష్ణుప్రియ, రీతూ చౌదరిని పోలీసులు విచారించిన సంగతి విదితమే. ఆంధ్రా 365 అనే ఆన్‌లైన్ గేమింగ్ యాప్‌కు శ్యామల ప్రమోషన్ చేశారు. ఈ వ్యవహారంలో గత శుక్రవారం విచారణకు రావాలంటూ పోలీసులు ఆమెకు నోటీసులిచ్చారు. దీంతో తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌ను కొట్టివేయాలంటూ హైకోర్టులో క్వాష్ పిటిషన్‌ను శ్యామల దాఖలు చేశారు. ఈ నేపథ్యంలో ఆమెను అరెస్టు చేయవద్దని పోలీసులను న్యాయస్థానం ఆదేశించింది. విచారణకు సహకరించాలని సూచించింది. బెట్టింగ్ యాప్స్‌ను ప్రమోట్ చేసిన కేసులో ఏడుగురు సినీనటులతోపాటు మరో 25 మందిపై మియాపూర్ పోలీసులు కేసు నమోదు చేసిన విషయం విదితమే. వారిలో దగ్గుపాటి రానా, విజయ్ దేవరకొండ, మంచు లక్ష్మి, ప్రకాశ్‌రాజ్, నిధి అగర్వాల్ ఉన్నారు. మియాపూర్ ప్రగతినగర్‌కు చెందిన ప్రదీప్‌శర్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు ఎఫ్ఐఆర్ ఫైల్ చేశారు.

## ప్రభాస్ హీరోయిన్‌కు 'తెలుగు' క్లాసులు

సినిమాల్లో అనుకున్నంతగా సక్సెస్ కాకపోయినా సోషల్ మీడియాలో సూపర్ పాపులారిటీ ఉన్న అందాల భామల్లో మాళవిక మోహనన్ ఒకరు. ఉత్తరాదికి దిశా పటాని ఎలాగో దక్షిణాదికి మాళవిక అలా అని చెప్పొచ్చు. హాట్ హాట్ ఫొటో షూట్లతో కుర్రకారుకు కిర్రెక్కిస్తూ మిలియన్ల కొద్దీ ఫాలోవర్లను సంపాదించుకుంది మాళవిక. కానీ ఆమె కోరుకున్న బ్లాక్ బస్టర్ సక్సెస్ మాత్రం ఇంకా దక్కలేదు. ఇప్పటిదాకా ఆమె నటించిన చిత్రాలు నిరాశనే మిగిల్చాయి. ఈ స్థితిలో తన ఆశలన్నీ ప్రభాస్ మూవీ 'రాజా సాబ్' మీదే ఉన్నాయి.ఈ సినిమా తన కెరీర్‌కు గేమ్ చేంజర్ అవుతుందని ఆమె ఆశిస్తోంది. ఇందులో మాళవిక సొంతంగా డబ్బింగ్ కూడా చెప్పబోతున్నట్లు తెలుస్తోంది. ఇందుకోసం ఆమె తెలుగు క్లాసులు కూడా తీసుకుంటోందట. ఓ ఇంటర్వ్యూలో మాళవిక మాట్లాడుతూ.. ఏ ఇండస్ట్రీలో నటించినా ఆ భాష నేర్చుకుంటే మెరుగ్గా నటించడానికి అవకాశముంటుందని చెప్పింది. అందులోనూ తెలుగు ఇండస్ట్రీ ఎంతో ఎదిగిపోయిందని.. బాలీవుడ్‌తో సమానమైన ఇండస్ట్రీ అదని.. అలాంటపుడు ఆ భాష నేర్చుకుని నటిస్తే మంచిది కదా అని ఆమె వ్యాఖ్యానించింది. అందుకే తెలుగు క్లాసులు తీసుకుని ఆ భాష మీద పట్టు సంపాదిస్తున్నట్లు చెప్పింది. ఇక ప్రభాస్ గురించి మాట్లాడుతూ.. అతను చాలా రిజర్వ్డ్ పర్సన్ అని.. తన చుట్టూ ఉన్న తక్కువ మందితో మాత్రమే మాట్లాడతాడని మాళవిక వ్యాఖ్యానించింది. ప్రభాస్ వ్యక్తిగా చాలా మంచి వాడని.. తనతో పని చేయడం మంచి అనుభవమని తెలిపింది.

